


మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను

శ్రీచక్ర




ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 186 | కర్నూలు | ఆదివారం ఆగష్టు 03 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి

### దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం
### అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఫిర్యాదులకు అవకాశం
### పథకం ప్రారంభించాక రైతులతో సిఎం చంద్రబాబు ముచ్చట్లు

ఒంగోలు,ఆగస్ట్2: అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్‌ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటిం చారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీ-డీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టు-కుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీ-తో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టు-కోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు- వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీ-న్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీ-న్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని అన్నారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం.



నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం అని చంద్రబాబు అన్నారు. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ది పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటు-ంబాలు రూ.259 కోట్లు- అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు- ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టు-కున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# మోడీ స్వదేశీ వస్తు నినాదం

### ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి
### ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు



వారణాసి,ఆగస్ట్2: భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమ త్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయో జనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్-రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చు కోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూఢిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

### బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
### దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి
### తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
### అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
### కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్

న్యూఢిల్లీ,ఆగస్ట్2: మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని వేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5



లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు.

# మద్యం కుంభకోణం: స్వాధీనం చేసిన రూ.11 కోట్లు బ్యాంకులో జమ

విజయవాడ: మద్యం కుంభకోణం ద్వారా పట్టుబడిన రూ.11 కోట్లు బ్యాంకులో సిట్ అధికారులు డిపాజిట్ చేశారు. ఆ నోట్లను వీడియో తీయాలని, విడిగానే ఉంచాలని ఏసీబీ కోర్టులో రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాదులు పిటీషన్ వేశారు. అన్ని నోట్ల కట్టలను ఫొటోలు, వీడియో తీయించినట్లు కోర్టుకు సిట్ అధికారులు తెలిపారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన రూ.11 కోట్లను విడిగానే భద్రపరచాలని సెట్‌కు ఆదేశాలు జారీ చేసింది ఏసీబీ కోర్టు. కోర్టు ఆదేశాల కాపీలను బ్యాంకు అధికారులకు కసిరెడ్డి తరపు న్యాయవాదులు అందజేశారు.



# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బిగ్‌బాస్ అరెస్ట్ ఖాయం

గుంటూరు జిల్లా: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బిగ్‌బాస్ జగన్‌ను కూడా ఆధారాలు దొరకగానే సిట్ అధికారులు అరెస్ట్ చేస్తారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ఈ స్కాంలో ఆధారాలు లేకుండా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేయరని తెలిపారు. ఈ స్కామ్‌లో సిట్ అధికారులు అన్ని ఆధారాలు సేకరిస్తుందని వెల్లడించారు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్.ఇవాళ(శనివారం) గుంటూరు జిల్లాలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో పెమ్మసాని మాట్లాడారు. తమ ప్రభుత్వంలో సూపర్ సిక్స్‌తో పాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పథకాలకు రూ.50,000ల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. గత జగన్ ప్రభుత్వంలో రూ.1000లు పింఛన్ పెంచడానికే ఐదేళ్లు పట్టిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 13000 మాత్రమే ఇచ్చిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం అన్నదాత సుఖీభవలో రూ. 20,000 ఇస్తున్నామని వెల్లడించారు. కేంద్రం ప్రభుత్వంతో కలిపి అన్నదాత సుఖీభవ మూడు విడతల్లో ఇస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎక్కడ హామీలు అమలు చేయలేదో చెప్పాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశ్నించారు.



# బసవతారకం ఆస్పత్రికి 13న శంకుస్థాపన

### ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ

అమరావతి,ఆగస్ట్2: అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్‌లను సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్.. బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలకృష్ణ తెలిపారు. హిందూపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు- చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతర్‌రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు- చెప్పారు.మహిళా సాధికారత ఆధారంగా తీసిన 'భగవంత్ కేసరి' సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రముఖ నటు-డు నందమూరి బాలకృష్ణ అన్నారు.

# సంపాదకీయం

## బయటపడుతున్న అమెరికా అసలు రూపం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడు చూస్తుంటే అమెరికా అగ్రరాజ్య హోదాకు ఆశలు వదిలేసుకోకతప్పదా అనిపిస్తున్నది. ఆయన వలసదారుల కబంధ హస్తాల నుంచి అమెరికాను విముక్తి చేస్తానంటూ ఎడాపెడా జారీ చేస్తున్న ఉత్తర్వులు, ఎగ్జిక్యుటివ్ ఆర్డర్లు ప్రపంచ దేశాలలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జన్మతహ పౌరసత్వం విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం కానీ, హెచ్1బి వీసాల విషయంలో అమలు చేస్తున్న ఆంక్షలు కానీ, ఇంకెంత మాత్రం ఇతర దేశాల నుంచి డాలర్ డ్రీమ్స్ తో అమెరికాకు వద్దామనుకునే వాళ్లను ఒకటికి పది సార్లు ఆలోచించేలా చేస్తున్నదనడంలో సందేహం లేదు.ఇక తాజాగా ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా పౌరులు ఆదాయపన్ను చెల్లించనవసరం లేదనీ, వారి ఆదాయపన్ను రద్దు చేస్తున్నాననీ ప్రకటించారు. అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక లోటును భర్తీ చేయడానికి ఆయన ఎంచుకున్న మార్గమే.. ఇతర దేశాలు అనివార్యంగా అమెరికాకు దూరం జరగక తప్పని పరిస్థితిలోకి వాటిని నెట్టేస్తున్నది. ఇంతకీ ఆ అమెరికన్లకు ఆదాయపన్ను రద్దు చేసి.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు ట్రంప్ తీసుకున్న నిర్ణయమేంటంటే ఇతర దేశాలపై భారీగా సుంకం వసూలు చేయాలని. అమెరిభారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దాయాది దేశం పాకిస్థాన్‌తో మాత్రం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా పాక్‌లో భారీ చమురు నిక్షేపాల వెలికితీతలో అమెరికా సాయపడుతుందని తెలిపారు. భారత నుంచి చేసుకునే దిగుమతులపై 25శాతం సుంకం ప్రకటిస్తూ డెడ్? ఎకానమీగా అభివర్ణించారు ట్రంప్?. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తాను లెక్కచేయబోనని అంటూనే మన దాయాదితో ఒప్పందంచేసుకున్నారు. ఈ క్రమంలో అసలు పాక్?తో డీల్ వెనుక అమెరికా వ్యూహం ఏంటి? చైనా, భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలపై ఈ ఒప్పందం ప్రభావం ఉంటుందా? అసలు పాక్?లో ఉన్న ఆయిల్ నిల్వలు ఎంత? ఈ డీల్?తో భారత్ నష్టపోతుందపాకిస్థాన్?తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్న తర్వాత ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో భారత్?కు పాక్ చమురు విక్రయించొచ్చని అన్నారు. అయితే పాక్ గురించి ట్రంప్ ఎంత గొప్పగా మాట్లాడినా వాస్తవ పరిస్థితులు వేరేలా ఉన్నాయి. పాకిస్థాన్ వద్ద అంతగా చమురు నిల్వలు లేవు. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈఐఏ), వరల్డ్ మీటర్ డేటా ప్రకారం 2016 నాటికి పాకిస్థాన్ వద్ద 353.5 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. చమురు నిల్వలు ఎక్కువ కలిగి ఉన్న దేశాల్లో పాక్?ది 52వ స్థానం. ప్రపంచంలోని మొత్తం నిల్వలలో కేవలం 0.021శాతం చమురునే దాయాది దేశం కలిగి ఉంది.ప్రస్తుతం పాక్?కు రోజుకు దాదాపు 5,56,000 బ్యారెళ్ల చమురు అవసరం. అయితే పాకిస్థాన్ రోజువారీ చమురు ఉత్పత్తి దాదాపు 88,000 బ్యారెళ్లు. ఇది జాతీయ వినియోగం కంటే చాలా తక్కువ. దీంతో దాదాపు 85శాతం చమురును పాక్ దిగుమతి చేసుకుంటోంది. అయితే పాక్?లోని సింధూ బేసిన్‌లో ఇటీవలే భౌగోళిక సర్వే జరిగింది. అక్కడి నీటి అడుగున చమురు, గ్యాస్ నిల్వలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అక్కడి చమురు వెలికితీస్తే వెనిజులా, సౌదీ అరేబియా, ఇరాన్ తర్వాత ప్రపంచంలోని ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశంగా పాక్ ఉండొచ్చని సమాచారం. అందుకే ట్రంప్ దాయాది దేశంతో డీల్ కుదుర్చుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.యూఎస్- పాక్ ఒప్పందం కుదరడానికి బీజం ఈ ఏడాది జూన్?లోనే పడింది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్?ను ట్రంప్ విందుకు ఆహ్వానించారు. అలాగే 2025 జులై 26న పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను కలిశారు. దీంతో నెల రోజుల క్రితమే యూఎస్- పాక్ ట్రేడ్ డీల్?కు బీజం పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే పాకిస్థాన్?తో ఈ చమురు ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఎందుకంటే ట్రంప్ ఏదైనా దేశంతో అంత ఈజీగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోరు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయం ఆ దేశ ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి. ప్రాంతీయ, భౌగోళిక రాజకీయాల్లో అనేక లక్ష్యాలను చేధించే వ్యూహం అని చెబుతున్నారు. యూఎస్-పాకిస్థాన్ కలిసి పాక్ లోని విస్తారమైన చమురు నిల్వలను బయటకు తీస్తాయని ట్రంప్ ప్రకటించారు. పాక్?తో వాణిజ్యం ద్వారా ఆ దేశ చమురును కొల్లగొట్టేందుకు ఆయన ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. చమురును వెలికితీసే ప్రాజెక్ట్ అమెరికన్ కంపెనీని అప్పగించనున్నారు.పాకిస్థాన్ పరిమిత సాంకేతిక, ఆర్థిక సామర్థ్యం కారణంగా చమురును వెలికితీయలేకపోతోంది. అటువంటి పరిస్థితిలో పాక్?కు సహాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. ప్రస్తుతం పాక్ 85 చమురు, 29 శాతం గ్యాస్?ను తమ అవసరాల కోసం దిగుమతి చేసుకుంటోంది. అందుకే అమెరికా సాయంలో తమ దేశంలోని చమురు నిల్వలను వెలికితీయాలని యోచిస్తోంది. పాకిస్థాన్?లోని విస్తారమైన వనరులను (6-8 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు) విలువైనవిగా అమెరికా అంచనా వేసింది. ఇది ప్రపంచ ఇంధన మార్కెట్‌లో అమెరికా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఉక్రెయిన్?లోని ఖనిజాలను ఆక్రమించిన తర్వాత, అమెరికా తర్వాత పాకిస్థాన్ అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమెరికా మొదటి నుంచి ప్రపంచ ఖనిజ, ఇంధన వనరులపై నియంత్రణను కోరుకుంటున్న విషయం తెలిసిందే.చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ) కింద పాక్?లో డ్రాగన్ 65 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టింది. గ్వాదర్?లోని చమురు శుద్ధి కర్మాగారాలు, గ్యాస్ పైప్ లైన్లలోనూ చైనా ఇన్వెస్ట్ చేసింది. దీంతో పాకిస్థాన్ చైనాకు వ్యూహాత్మక భాగస్వామిగా మారింది. చైనా నుంచి జేఎఫ్-17 యుద్ధ విమానాలు, నావికాదళ నౌకలు, ఇతర ఆయుధాలను పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తోంది. పాక్?తో అమెరికా ఎంత స్నేహం చేసినా చైనాలా కుదరట్లేదు. దీంతో చమురు ఒప్పందం ద్వారా పాకిస్థాన్?ను పూర్తిగా చైనా శిబిరంలోకి వెళ్లకుండా నిరోధించాలని ట్రంప్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

# జగన్ జైలుకు వెళ్ళడం ఖాయం..

-ప్రజల సొమ్మును దోచుకున్న దుర్మార్గుడు జగన్
-రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడమే జగన్ పని
- రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం
-మంత్రాలయం అడ్డాలో తెలుగుదేశం పార్టీ జెండాను త్వరలోనే ఎగురవేస్తాం
అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించిన
కూడ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు
-టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి





మంత్రాలయం , ఆగస్టు 2, (శ్రీచక్ర ) : జగన్ జైలుకు వెళ్ళడం ఖాయం అని.. మద్యం పేరుతో ప్రజల సొమ్మును దోచుకున్న దుర్మార్గుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కర్నూలు జిల్లా కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మొదటి విడత కార్యక్రమానికి మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బి లక్ష్మన్న , బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవ తో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు , రాష్ట్ర రాజధాని అమరావతిని పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం రూ. 2000 రాష్ట్ర ప్రభుత్వంరూ. 5000 రూపాయల తో అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడత లో రైతు ఖాతాలో మొత్తం రూ. 7000 అమౌంట్ జమ చేయడం జరుగుతుందని అన్నారు . కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే దానిని చూసి ఓర్వలేక జగన్ మోహన్ రెడ్డి అల్లర్ల సృష్టించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మద్యం కుంభకోణంలో కోట్ల రూపాయల ప్రజల సొమ్ము ను దోచుకున్న దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు , టీడీపీ మహిళ ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించడం ఏమిటి అని వారు ప్రశ్నించారు జగన్మోహన్ రెడ్డి జీవితంలో ఏ ఒక్క మంచి పని అయినా చేశారా అని ఎద్దేవా చేశారు. టిడిపి పార్టీ తరఫున మేము జగన్ మోహన్ రెడ్డి కి సవాలు విసురుతున్నామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి రాయలసీమ ప్రాంత రైతులకు సాగునీటి విడుదల చేశామన్నారు. త్వరలో పంచాయతీ ఎన్నికలలో మంత్రాలయం గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే దాన్ని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు గ్రామాలకు వెళ్లి బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం చేయడం సిగ్గుచేటు అన్నారు. టిడిపి కార్యకర్తలు అంతా కలిసికట్టుగా ఉండి రాబోయే ఎంపీటీసీ పంచాయతీ ఎన్నికలలో ప్రతి గ్రామంలోనూ టిడిపి జెండా ఎగరవేద్దామని కార్యకర్తలకు సూచించారు ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ ను దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం కలదేవకుంట గ్రామ సమీపంలోని పొలంలో డ్రోన్ల ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి , కోసిగి తహశీల్దార్ , కోసిగి , కౌతాళం , పెద్దకడుబూర్ మండల వ్యవసాయాధికారులు వరప్రసాద్ , శేషాద్రి , సుచరిత , మంచాల సింగల్ విండో చైర్మన్ ఎన్. రామకృష్ణారెడ్డి , పెద్దకడబూరు మండలం టిడిపి నాయకులు నరవ రమాకాంత్ రెడ్డి ,ఎల్ ఎల్ సి చైర్మన్ టిప్పు సుల్తాన్, కల్లు దేవకుంట సహకార సంఘం చైర్మన్ రాగమ్మ, టిడిపి యువ నాయకులు రాకేష్ రెడ్డి, రాజరెడ్డి,చావడి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి ఆర్ లక్ష్మయ్య, , కల్లుదేవకుంట సహకార సంఘం డైరెక్టర్ లక్ష్మయ్య , ఎల్లెల్సీ డిసి 4 మాలపల్లి చంద్ర , ఎంటిసి సభ్యులు మేకల వెంకటేష్, టీడీపీ నాయకులు కమ్మరి నరసింహులు, రాఘవేంద్ర శివ , టీడీపీ నాయకులు ముత్తురెడ్డి , బసలదొడ్డి ఈరన్న , సతీష్ రెడ్డి , నాలుగు మండలాల టీడీపీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉద్బోధ

ఆత్మకూరులో విజయవంతంగా ముగిసిన మెగా జాబ్ మేళా
అపాయింట్మెంట్ లెటర్లు పొందిన ప్రతి ఒక్కరూ వెంటనే ఉద్యోగాల్లో చేరాలి
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి
ఉద్యోగాలు పొందిన విద్యార్థుల్లో ఆనందం





ఆత్మకూరు, ఆగస్టు 2. శ్రీ చక్ర.జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ లక్ష్య సాధన వైపు దృఢ సంకల్పంతో పయనిస్తే తప్పకుండా విజయాలు వరిస్తాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు. ఆత్మకూరు ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులు పాటు విజయవంతంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా శనివారంతో ముగిసింది. ఉద్యోగాలు పొందిన వారికి అపాయింట్మెంట్ లెటర్లను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో రేపటి తరానికి ఒక మార్గం చూపడం కోసం చేసిన ఒక ప్రయత్నమే మెగా జాబ్ మేళా అని చెప్పారు. రాష్ట్ర, జాతీయ స్థాయికి చెందిన సుమారు 100 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని 1200 మంది యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తూ నియామక పత్రాలు అందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కంపెనీల ప్రతినిధులతో తాను ప్రత్యేకంగా మాట్లాడనని, ఈ ప్రాంత పరిస్థితులను వారికి వివరించి తమ ప్రాంత విద్యార్థులకు మెరుగైన ఉద్యోగాలు అందించాలని కోరినట్లు మంత్రి ఆనం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి సంపూర్ణ సహాయ సహకారాలతోనే ఈ జాబ్ మేళా ఇంత గొప్పగా విజయవంతమైందని చెప్పారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళా ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెట్ట ప్రాంత యువతీ యువకులు తమకు వచ్చిన ఉద్యోగాలను సద్వినియోగం చేసుకోవాలని, తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఉద్యోగాల్లో చేరితేనే ఈ జాబ్ మేళాకు సార్థకత : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి. ఆత్మకూరు పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి అన్నారు. ఒక జాబ్ మేళాలో 100 కంపెనీలు పాల్గొనడం, 1200 మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందడం సాధారణ విషయం కాదన్నారు. గత 20 రోజులుగా ఇదే విషయమై అహర్నిశలు శ్రమించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కృషి ఫలితమే ఇంత గొప్పగా జాబ్ మేళా జరిగిందన్నారు. అపాయింట్మెంట్ లెటర్లు పొందిన ప్రతి ఒక్కరు కూడా వెంటనే ఉద్యోగాల్లో చేరి పని మొదలు పెట్టాలని సూచించారు. ఉద్యోగాల్లో చేరిన తర్వాత ఏదైనా సమస్యలుంటే మంత్రిగారి దృష్టికి, తీసుకురావాలని సూచించారు. మన ముందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాబ్ మేళా నిర్వహించడం విజయమని ... ఉద్యోగ అవకాశాలు పొందిన అందరూ ఉద్యోగాల్లో చేరితేనే అది గొప్ప విజయమవుతుందని, జాబ్ మేళాకు సార్థకత చేకూరుతుందని సతీష్ రెడ్డి అన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థుల్లో ఆనందం.ఉద్యోగాలకు ఎంపికై అపాయింట్మెంట్ లెటర్లు అందుకున్న అభ్యర్థులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న సమయంలో తమ ముందుకే వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, తమకు వచ్చిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఈ ఉద్యోగాల వలన తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితులు కూడా కొంతవరకు మెరుగుపడతాయని, తమకు అవకాశం కల్పించిన కంపెనీల్లో చేరి మంత్రి గారికి, సతీష్ రెడ్డి గారికి మంచి పేరు తీసుకొస్తామని, తమకు వచ్చిన అనుభవంతో మరిన్ని గొప్ప అవకాశాలు అందుకుంటామని తమ అభిప్రాయాలను వెలుబుచ్చారు. జాబ్ మేళాలో సదుపాయాలు భేష్మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, బద్వేల్, నెల్లూరు, కడప జిల్లాల సరిహద్దు ప్రాంతాల నుంచి విచ్చేసిన యువతీ యువకులకు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్ల పట్ల ప్రతి ఒక్కరూ సంతృప్తి వ్యక్తం చేశారు. అభ్యర్థుల రవాణా సౌకర్యాల కోసం 10 బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ప్రాంతాల నుంచి విద్యార్థులను తీసుకొచ్చి తిరిగి మళ్ళీ వారి ప్రాంతాలకు చేర్చారు. రెండు రోజులపాటు అభ్యర్థులకు మంచినీరు, రెండు పూటలా స్నాక్స్, భోజనం ఉచితంగా అందించారు. జాబ్ మేళాకు వచ్చిన ఏ ఒక్క అభ్యర్థి కూడా ఇబ్బంది పడకుండా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యవేక్షణలో జాబ్ మేళా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అనంతరం ఉద్యోగాలు పొందిన వారికి అపాయింట్మెంట్ లెటర్లను అందించారు. జాబ్ మేళా విజయవంతం కృషిచేసిన అధికారులు, కంపెనీల ప్రతినిధులను సత్కరించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, కంపెనీల కోఆర్డినేటర్ కన్నన్, కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు, పలువురు మండల స్థాయి అధికారులు, సచివాలయాల సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పి .తాండ, సింగరాజనహాళ్ళి గ్రామాల్లో బాబు షూటి మోసం గ్యారెంటీ కార్యక్రమం



మంత్రాలయం,ఆగస్టు2,(శ్రీచక్ర): మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాలు మేరకుమంత్రాలయం మండల పరిధిలోని పి. తాండ , సింగరాజనహాళ్ళి గ్రామాల్లో బాబు ష్యూరీటి మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైస్సార్సీపీ నేతలుజి.భీమారెడ్డి,సి.వి. విశ్వనాథ్ రెడ్డి, శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసినమోసాలనుప్రజలు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ను క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చంద్రబాబు మోసాలు బయటకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగరాజనహాళ్ళి గ్రామ సర్పంచ్ మధుసూదన రెడ్డి , వైకాపా నాయకులు రోగప్ప, హనుమంతు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదరికం లక్ష్యానికి అడ్డుకాదు జిల్లా రవాణాధికారి



రామచంద్రపురం, ఆగస్టు 2 (శ్రీచక్ర)రగ్బీ సాధన చేస్తూ, పరుగుపందెంలో పతకాలు సాధించిన స్థానిక హౌసింగ్ బోర్డు నివాసి మేడిశెట్టి జశ్వంత్‌ను ఆయన స్వగృహంలో జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు కలుసుకొని అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, “పేదరికం నీ లక్ష్యానికి ఎప్పటికీ అడ్డుకాద ని నేను ఎల్లప్పుడూ నీకు అండగా ఉంటాను. క్రీడల నిమిత్తం ఏ రాష్ట్రానికైనా వెళ్ళాల్సి వచ్చినా ముందుగా నాకు తెలియజేయాలి” అని భరోసా ఇచ్చారు. అలాగే, “ఈ పరుగు ఇక్కడితో ఆగకూడదు, ఇంకా పైకి వెళ్లాలి. దానికీ కావాల్సిన సహాయం నేను అందిస్తాను” అని స్పష్టం చేశారు. ఏ ఇబ్బంది వచ్చినా తాను స్వయంగా సంప్రదించమని, తన వ్యక్తిగత ఫోన్ నంబర్‌ను జశ్వంత్‌కు అందజేశారు.జశ్వంత్ తల్లిని సత్కరిస్తూ, “ఒక మంచి క్రీడాకారుడిని కన్న తల్లిగా మీరు గర్వకారణం” అని ప్రశంసించారు. అనంతరం క్రీడా ప్రోత్సాహక బహుమతిగా ఐదువేల రూపాయలు జశ్వంత్‌కు అందజేశారు.

# బళ్లారి రాఘవ కు ఘన నివాళులు

## దేశ సంస్కృతికి కృషి చేసిన వ్యక్తి బళ్లారి రాఘవ

## డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ



కర్నూలు, ఆగస్టు 2 (శ్రీచక్ర): బళ్లారి రాఘవ దేశ సంస్కృతికి పాటుబడ్డ వ్యక్తి అని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ బళ్లారి రాఘవ జన్మదిన వేడుకల సందర్భంగా కొనియాడారు. శనివారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో శ్రీ బళ్లారి రాఘవ జన్మదిన వేడుకలను టూరిజమ్ మరియు ఐసిడిఎస్ పిడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ బళ్ళారి రాఘవ జన్మదిన వేడుకల లో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... శ్రీ బళ్లారి రాఘవ అనంతపురం జిల్లా తాడిపత్రి లో 1880 సంవత్సరం ఆఘుస్టు 2న జన్మించి తన విద్యాభ్యాసం ను తాడిపత్రి, బళ్లారి,మద్రాస్ లలో పూర్తిచేసి మంచి న్యాయవాదిగా పేరు గడించారని మరియు తెలుగు నాటక రంగానికి విశేషమైన కృషిచేసిన కళాకారుడిగా దేశ విదేశాల్లో పేరు గడిచారని తెలియజేశారు. వీరు కళామతల్లికి చేసిన కృషి అభినందనీయమని, ఈ ప్రాంతం నుండి ఆయన ప్రాతినిధ్యం వహించినారని అందుకు గాను వారి జన్మదినము ఆగస్టు 2న గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించవలసిన అవసరం ఉన్నదని, అది మన బాధ్యత అని తెలియజేశారు. వారి చరిత్ర తెలుసుకోవడం వలన మనకు కూడా మేలు జరుగుతుందని ఆ విధంగా మనం సమాజానికి ఉపయోగపడతామని తెలియజేశారు. బళ్లారి రాఘవ న్యాయవాదిగా ఉన్న సమయంలో పేదలను ఆదుకునేవారని తెలిపారు. నాటక రంగం మరియు సినిమాలు చేసేవారని ఆ కాలంలోనే నాటక రంగంలోకి మహిళలను తీసుకుని వచ్చి మహిళ లోకాన్ని చైతన్యపరిచారని తెలిపారు. తెలుగు, కన్నడ, ఇంగ్లీషు, హిందీ భాషలలో నాటక ప్రదర్శనలు ఇస్తూ హరిశ్చంద్ర, పాదుకా పట్టాభిషేకం, రామదాసు, తప్పు ఎవరిది అన్న నాటకాలను ప్రదర్శించేవారని తెలిపారు. శ్రీలంక,ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్ వంటి దేశాలు పర్యటించి భారతీయ నాటకాలు ప్రదర్శిస్తూ కలల గురించి ఉపన్యాసాలు ఇచ్చేవారు అని మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, జార్జ్ బెర్నాడ్ షా వంటి ప్రముఖుల అభినందనలు పొందారని తెలియజేశారు. నేడు వారి నాటకాలకు సంబంధించిన రచనలు ఇంటర్నెట్లో అందుబాటులో ఉన్నాయని వాటిని చదివి సమాజానికి మనమందరం కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా టూరిజమ్ మరియు ఐసిడిఎస్ పీడీ పి.విజయ మాట్లాడుతూ బళ్లారి రాఘవ కర్నూలుకు చెందిన కృష్ణమ్మతో వివాహం చేసుకున్నారని, బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించింది రావు బహదూర్ అన్న బిరుదు కూడా ఇచ్చి సత్కరించిందని తెలియజేశారు. బెంగళూరులో మహాత్మా గాంధీ బళ్లారి రాఘవ నటించిన "దీనబంధు కబీర్ "అన్న నాటికను తిలకించి రాఘవ మహారాజుకి జై అని అన్నారని తెలిపారు. ఈ సమావేశానికి డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆర్గనైజర్ శారద, ఐసిడిఎస్ మరియు టూరిజం శాఖ సిబ్బంది పాల్గొని బళ్లారిరాఘవ కు నివాళులు అర్పించారు.

# బీసీ హాస్టల్ ను సందర్శించిన ఎంపీపీ గిరిజమ్మ



మంత్రాలయం ,ఆగస్టు 2 (శ్రీచక్ర) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని బీసీ హాస్టల్ ను ఎంపిపి గిరిజమ్మ , వైకాపా మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి ,ఎంపిడిఓనూర్జహాన్ తో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజమ్మ మాట్లాడుతూ బీసీ హాస్టల్ లో డ్రైనేజీ , తాగునీటి , బట్టలు ఉతుక్కోవడానికి ఇబ్బందులు ,తదితర ఫిర్యాదులు వచ్చాయని అందులో భాగంగా బీసీ హాస్టల్ ను సందర్శించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహకారంతో తాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని , త్వరలోనే డ్రైనేజీ సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో నిరుపయోగంగా ఉన్న ఆరో ప్లాంట్ ను బీసీ హాస్టల్ కు మార్చితే బాగుంటుందని సర్పంచ్ భీమయ్య ఎంపిపి దృష్టికి తీసువెళ్ళారు. అధికారులతో మాట్లాడి బీసి హాస్టల్ విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం బీసీ హాస్టల్ సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు వీరితో పాటు వైస్ ఎంపిపీ పులకుక్క రాఘవేంద్ర ,పంచాయతీ సెక్రెటరీ ఉపేంద్ర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి వెంకటరమణ , జడ్పిటిసి అధ్యక్షురాలు గోవిందమ్మ , నాయకులు బజ్జప్ప , చెట్నేహాళ్ళి గ్రామ సర్పంచ్ అంజినేయులు , ఎంపిటిసి రామాంజి , లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# వార్డులకు నోడల్ అధికారుల నియామకం

52 వార్డులకు 15 మంది పర్యవేక్షక అధికారులు

ప్రతిరోజూ వార్డులను సందర్శించి నివేదికలు ఇవ్వాలని ఆదేశం

ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, ఆగస్టు 2 (శ్రీచక్ర): నగరంలో పరిపాలన సౌలభ్యంలో భాగంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, అభివృద్ధి పనులు, ఆక్రమణలు తొలగింపు, సి ఒ డి వేస్ట్ మేనేజ్మెంట్, తదితర పనులు, కార్యక్రమాల పర్యవేక్షణకు నగరపాలక కమిషనర్ ప్రత్యేక అధికారులను నియమించారు. ఒక్కొక్క అధికారికి కొన్ని వార్డులు కేటాయించి, వాటికి నోడల్ అధికారిగా వ్యవహరించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతిరోజు ఉదయం 7:30 నుండి 9 గంటల వరకు శానిటేషన్, ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులతో కలిసి కేటాయించిన వార్డులను సందర్శించాలని, సాయంత్రం 5 లోపు ఆయా వార్డుల్లో అభివృద్ధి పనుల పురోగతి, కార్యక్రమాల అమలు స్థితిగతులను నివేదికలు సమర్పించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.నోడల్ అధికారి - వార్డులు1. కె.ఎం.డి.జునైద్ (రెవెన్యూఅధికారి)- 1,2,3,522.జి.మనోహార్ రెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)-4,5,6,73. యస్.అంజాద్ బాష (టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్) - 17, 184. డి.క్రిష్ణలత (డిఈఈ) -8,9,10, 115. కె.జనార్ధన్ (ఏఈ) -12,13,46,476. జి.గిరిరాజు (డిఈఈ) - 14, 15, 167. టి.వెంకటేశ్వర్లు (సీనియర్ ఎంటమోలాజిస్ట్)- 42, 43, 44, 458. సి.వి.ఆర్. వైష్ణవి (ఏఈ) - 48, 49, 50, 519. గంగాధర్ (డిఈఈ) - 22, 23, 24, 2510. సి.నరేష్ కుమార్ (డిఈఈ) - 19, 20, 2111. ఇ.ప్రవీణ్ కుమార్ రెడ్డి (ఏఈ) - 26, 27 ఒ 29, 30, 3112. డాక్టర్ బి.మల్లన్న (వెటర్నరీ సర్జన్) - 28, 3213. ఆర్.భాను ప్రతాప్ (ఏఈ) - 33, 34, 3514. కె.విజయలక్ష్మి (హార్టికల్చర్ ఏడి) - 36, 37 4115. టి.అబ్దుల్ వాజిద్ (ఇంచార్జీ రెవెన్యూ అధికారి) - 38, 39, 40

# ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు

## డ్రంకన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ పై జిల్లాలో కొనసాగుతోన్న పోలీసుల చర్యలు

## గత నెలలో డ్రంకెన్ డ్రైవ్ పై 928 కేసులు, ఒపెన్ డ్రింకింగ్ పై 1790 కేసులు

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, ఆగస్టు 2(శ్రీచక్ర): బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ , మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రజలకు ఎవరైనా అసౌకర్యం కల్గిస్తే చర్యలుంటాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రత భావం పెంపొందించడం , రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గత నెల ( జూలై) లో డ్రంకన్ డ్రైవ్ కేసులు 928 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 3 వేల నుండి 10 వేల వరకు కోర్టు వారు జరిమానాలు విధిస్తున్నారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1,790 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 1,000/- జరిమానా విధించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం గట్టి నిఘా కొనసాగుతోనీదన్నారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, వాహన చట్టాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారుల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనదారులు సంబంధిత ధ్రువపత్రాలను కలిగి ఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.

# మా పరిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు

## ఇంటింటికీ తిరిగి ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్





కర్నూలు, ఆగస్టు 2(శ్రీచక్ర): తమ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని జొహరాపురంలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. అర్హులందరికీ పింఛన్లు 1వ తేదీనే అందిస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి పనుల వల్ల ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలందరూ మెచ్చుకుంటున్నారని చెప్పారు. చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా అమలు చేశామన్నారు. సంక్షేమ పథకాలన్నీఅమలుచేస్తున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నాయకులందరం భాగస్వాములై ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు చెప్పిన సమస్యలను తెలుసుకొని వీటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు

# రాజకీయాలకు అతీతంగా ప్రగతికి పాటుపడాలి

## నగరపాలక సర్వసభ్య సమావేశంలో మంత్రి టీజీ భరత్

## రూ.29.58 కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్









కర్నూలు, ఆగస్టు 2 (శ్రీచక్ర): నగరాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేద్దామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మంత్రి భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ పి.విశ్వనాథ్ హాజరయ్యారు. 31 అజెండా అంశాలపై చర్చించారు. రూ..29.58 కోట్ల నిధుల ఖర్చుకు పచ్చజెండా ఊపారు. పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. అజెండా అంశాలపై చర్చించి, పలు సూచనలు చేశారు. ఇటీవల సంతోష్ నగర్ వద్ద ప్రధాన పైప్‌లైన్ లీకేజీల కారణంగా తాగునీటి సరఫరాకు ఏర్పడిన ఆటంకాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించామని, అభివృద్ధి పనులను జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. నగరాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. కాగా అనివార్య కారణాల వల్ల సభ వాయిదా పడింది.×ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని1. 15వ ఆర్థిక సంఘం 2023-24 రెండో విడత కింద రూ.16,26,98,725/- కోట్లతో అభివృద్ధి పనుల ప్రణాళికను ఆమోదించారు. 2. మునగాలపాడు 15 యంఎల్‌డి నందు ప్రతిరోజు బ్యాక్ వాష్ చేయుటకు, ఆలమ్ ఒ క్లోరిన్ రా వాటర్ ఒ క్లియర్ వాటర్ నిర్వహణకు రూ.1.09 కోట్లు కేటాయించారు. 3. 2వ వార్డ్ ఖల్లా వీధి నందు సిసి రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు. 4. 4వ వార్డు మంగలి వీధి నందు కమ్యూనిటీ హాల్ రూ.50 లక్షలు మంజూరు. 5. 5వ వార్డ్ ఓల్డ్ ఈద్గా, బాంబో స్ట్రీట్ , కుమ్మరి స్ట్రీట్ నందు సిసిరోడ్లు, సిసి డ్రైన్లు రూ.50.00 లక్షలు కేటాయింపు. 6. 50వ వార్డు కొత్తపేట నందు పైపు లైన్ వేయుటకు రూ.30 లక్షలు కేటాయింపు. 7. 19వ వార్డు మారుతి నగర్ నందు రూ.50 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి ఆమోదం. 8. 19వ వార్డు సోమిశెట్టి నగర్ నందు సిసి రహదారి నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు. 9. 20వ వార్డు నందు వాసవి నగర్, జయరాం నగర్ సిసి రహదారి నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు. 10. 21వ వార్డు ఎఫ్‌సిఐ కాలనీ 1, 2 ప్రాంతాల్లో డబ్ల్యూబియం రహదారుల నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు. 11. 27వ వార్డు ఆదిత్య నగర్ నందు ముస్లిం స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.50 లక్షలు కేటాయింపు. 12. 28వ వార్డు లక్ష్మీపురం నందు సిసి డ్రైన్, సిసి రోడ్డును రూ.50 లక్షలు మంజూరు చేశారు. 13. 29వ వార్డు అరుణ నగర్, సాయినాథ్ నగర్, విజయ నగర్, మహ్మద్ నగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేశారు. 14. 30వ వార్డు శరీన్ నగర్ నందు సిసి డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 40 లక్షలు కేటాయింపు. 15. 34వ వార్డ్ కృష్ణారెడ్డి నగర్, బృందావన్ నగర్ ప్రాంతాల్లో సిసి డ్రైన్, సిసి రోడ్డు రూ.60 లక్షలు కేటాయింపు. 16. 36వ వార్డు పెద్దపాడు నందు సిసి డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 50 లక్షలు కేటాయింపు. 17. 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ నందు ఎబినైజర్ చర్చి వద్ద సిసి డిస్పోజల్ డ్రైన్ నిర్మాణానికి రూ. 60.00 లక్షలు కేటాయింపు. 18. 13 సంవత్సరాల క్రితం పెంచిన ట్రేడ్ లైసెన్స్ రుసుములను, 346 రకాల వ్యాపారస్తులు విభజించి పెంపునకు ఆమోదం తెలిపారు. 19. పారిశుద్ధ్య పనులను చేపట్టేందుకు కార్మికులకు అవసరమైన అప్రాన్స్, మాస్కులు, చేతి గ్లౌజ్‌లు, రైన్ కోట్స్, గొడ్డలి, కొడవలి వంటి పనిముట్లు కొనుగోలు చేయడానికి రూ.82.50 లక్షలు మంజూరు చేశారు. 20. అభివృద్ధి పనులను పర్యవేక్షణలో భాగంగా 44 వాకిటాకిలను కొనుగోలు చేయడానికి రూ.19.50 లక్షలు మంజూరు చేశారు. 21. 3 స్లీపింగ్ మిషన్ల నిర్వహణ ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు అవసరమైన రూ.1.23 కోట్లు ఖర్చుకు ఆమోదం తెలిపారు. 22. 2వ వార్డు గడియారం ఆసుపత్రిని అభివృద్ధి చేసి, ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిర్వహించేందుకు ముందుకొచ్చిన క్రెడాయ్ సంస్థకు నిర్వహణ బాధ్యతలను బదలాయింపునకు ఆమోదం తెలిపారు. 23. 8వ వార్డు పెద్ద పడఖాన, దండిగేరి నందు సిసి రోడ్లు, సిసి డ్రైన్ నిర్మాణానికి రూ. 22 లక్షలు మంజూరు చేశారు. 24. 12వ వార్డు వడ్డేగేరి నందు సంగం ఆఫీస్ ఎదురు లైను నందు సిసి డ్రైన్, రహదారి నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించారు. 25. 17వ వార్డు ఏ.క్యాంపు నుండి కిమ్స్ ఆసుపత్రి వరకు డిస్పోజల్ డ్రైన్ నిర్మాణానికి నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయించారు. 26. 23వ వార్డు నందు రూ.52 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 27. 23వ వార్డు శ్రీరామ్ నగర్ నందు రూ.51 లక్షలతో సిసి రహదారి, డ్రైనేజీ కాలువ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. 28. 24వ వార్డు కల్వరి చర్చి సమీపంలో రూ.51 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.


# అన్నదాత సుఖీభవతో రైతులకు చేయూత

సత్యవేడు,ఆగస్టు02(శ్రీచక్ర):సూపర్ 6 లో మరో పథకం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టారని,సత్యవేడు నియోజకవర్గంలో 29653 మంది రైతులకు రూ.20.38 కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీనీ చేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడించారు.అన్నదాత సుఖీభవ పథకం తో రైతులకు చేయూతనందించినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.శనివారం సత్యవేడు బేరి శెట్టి కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన 29653 మంది రైతులకు అన్నదాత సుఖీభవ తొలి విడత నగదు క్రింద రూ.20.38 కోట్లు మెగా చెక్కును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు.ఈ మేరకు మండలాల వారీగా అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారులు సంఖ్య, వారి ఖాతాల్లో జమ అయ్యే మొత్తంను ఎమ్మెల్యే వివరించారు. బి.ఎన్ కండ్రిగ మండలం,4714 రైతులకు రూ.3.25 కోట్లు,కె.వి.బి పురం మండలం 7421 రైతులకు రూ.5.08 కోట్ల,నాగలాపురం మండలం 3875 రైతులకు రూ.2.58 కోట్లు,నారాయణవనం మండలం 2661రైతులకు రూ.1.91కోట్లు,పిచ్చాటూరు మండలం 3281రైతులకు రూ.2.27 కోట్లు,సత్యవేడు మండలం3417రైతులకు రూ.2.36 కోట్లు,వరదయ్యపాలెం మండలం 4284 రైతులకు రూ.2.94 కోట్లు,మొత్తం 29,653 రైతులకు రూ.20.38 కోట్లు అందుతుందని తెలిపారు.ఇంక ఎవరైనా అర్హులైన లబ్ధిదారులు ఉంటే వారు అందుబాటులో ఉన్న రైతు సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అన్నదాత సుఖీభవ పథకం అమలు ద్వారా కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వంగా మారిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ నెల 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.అంతకు ముందు పురుగు మందులు పిచికారి చేసే డ్రోన్ ను పరిశీలించిన అనంతరం రైతులు ఏర్పాటు చేసిన కూరగాయల స్టాల్ ను ఎమ్మెల్యే ఆదిమూలం, అధికారులు, ప్రజాప్రతినిధులు




పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్,జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్,డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు,అధికారులు, ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి



తిరుమల,ఆగస్టు 02(శ్రీచక్ర):తిరుమల శ్రీవారిని శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి దర్శించుకున్నారు.దర్శనానంతరం రంగనాయక మండపంలోఅర్చకులువేదఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం తో టీటీడీ ఏఈఓ వెంకయ్య చౌదరి,టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి,తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఉన్నారు.

## రాజ్యాంగ పరిరక్ష యాత్రకు తరలిరండి..,

**ఆగష్టు 3న మెదలు,,,కుప్పం నుంచి ఇచ్ఛాపురం రాజ్యాంగ పరిరక్ష యాత్రకు తరలిరండి...., పిలుపునిచ్చిన మిజూరు మాధవ్....,**



కోట ఆగస్థు2 (శ్రీచక్ర ) : మాల ఉద్యోగుల సంఘం,మాల జేఏసీ నాయకులు, దళిత సంఘాలుబహుజన పార్టీల ఆధ్వర్యంలో ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలని,క్రిమిలేయర్ రద్దు చేయాలని,దళిత క్రైస్తవులకి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని, ప్రవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ఆగస్టు 3వ తేదీన కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ప్రారంభమవుతుంది,ఈ పాదయాత్రకి ఉమ్మడి నెల్లూరు జిల్లా నుంచి బహుజన వాదులు తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మిజూరు మాధవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల మల్లి, పనబాక హేమంత్, కర్లపూడి వెంకటరమణయ్య, దాసరి అశోక్ కాంబ్లె, దార్ల వేడుకొండలు,కుదురు కోటేశ్వరరావు, ,ఇన్నమాల రాజముని మిజూరు చంద్ర,దాసరి పోలయ్య,గొంజి ప్రదీప్,ముంగర శ్రీనివాసులు, తైదుల ప్రకాష్, యర్రమతి సమర్పన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీగా కనుపూరు.జగదీష్ ఎంపిక



కోట ఆగష్టు 2 (శ్రీ చక్ర) : గూడూరు నియోజకవర్గం కోటమండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన కనుపూరు జగదీష్ ను ఎన్నికల ముందు బీసీ సెల్ కమిటీలు రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా ని యమిస్తూ ఆనాడు రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే ఎన్నికల తర్వాత అనుబంధం భాగాల్లో మార్పులు చేర్పులు ఉండడంతో రెండోసారి కూడా వైసిపి ప్రభుత్వం కనుపూరు జగదీష్ ను అదే పదవిలో కొనసాగిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం నుండి ఉ త్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా జగదీష్ మీడియాతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో మరోసారి రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ..అదేవిధంగా పదవి వచ్చేందుకు సిఫారస్సు చేసిన వైసీపీ పార్టీ రాష్ట్ర సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డికి ,గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ మురళీధర్ కి, ఎంపీ గురుమూర్తికి , కోట మండల పార్టీ కన్వీనర్ సంపత్ కుమార్ రెడ్డికి ,తదితరుల నాయకులకు కార్యకర్తలకుకృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.తమకు ఇచ్చిన పదవి పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ పార్టీ విధి విధానాలు పాటిస్తూ పార్టీలోనీ పెద్దలు అడుగుజాడల్లో నడుస్తానని ఆయన మీడియాతో తెలియజేశారు.

## విశ్వహిందూ పరిషత్ పర్యవేక్షణలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

కోట ఆగస్టు 2 (శ్రీ చక్ర): కోట గ్రామంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు చిన్నమయా మిషన్ నందు సామూహిక వరలక్ష్మి వ్రతం జరిగినది ఇందులో స్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్రతం ఆచరించి అమ్మవారికృపకు పాత్రులు అయినారు ఇందులో భాగంగా ఇందులో భాగంగా గోపూజఅనంతరంఅమ్మవారిఅభిషేకా లుమరియుపూజలు జరిగాయి. కార్యక్రమ నిర్వాహకులుచేవూ రు.శ్రీనివాసులు ,విశ్వనాథం వాసు,విహెచ్పి జిల్లా జనరల్ సెక్రటరీ నాసిన శ్రీనివాసు లు,వీహెచ్పీ ఉపాధ్యక్షులు నారాయణ శెట్టి,మారం బాలాజీ,దేవేందర్ రెడ్డి,విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్ సుబ్బారావు పాల్గొని పై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.







## దర్భగూడెం లో తల్లి పాల వారోత్సవాలు....





జీలుగుమిల్లి ఆగస్ట్ 02 శ్రీ చక్ర జీలుగుమిల్లి సెక్టార్ పరిధిలోని దర్భగూడెం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం లో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించినట్లు ఐసిడిఎస్ సిడిపిఓతులసి తెలిపారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచిఆరు నెలల వరకు తల్లి పాలను ఇవ్వడం ద్వారా బిడ్డకు శ్రేష్ఠమని అన్నారు.తల్లి పాలు ఇచ్చే తల్లులందరికి మద్దతు ప్రకటించాలని సూచించారు.అనంతరం పిల్లలకు వండే ఆహార పదార్థాలను పరిశీలించారు.నాణ్యమైనఆహారపదార్థాలనుపిల్లలకు పెట్టాలని సిబ్బంది కి ఆదేశించారు ఈ కార్యక్రమం లో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మిదేవమ్మ,కార్యకర్తలు ఝాన్సి, ఆసుపత్రి సిబ్బంది,ఆయాలు పాల్గొన్నారు

## ఆర్టిపి యాక్ట్ లో డిగ్రీ కళాశాల విద్యార్థులకు బహుమతులు



రామచంద్రపురం, ఆగస్ట 2 (శ్రీచక్ర)ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురంలో విద్యార్థులు ఆర్టిఏ యాక్ట్ లో బహుమతుల ప్రభంజనం సృష్టించారు. హైయర్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్టిఏ యాక్ట్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇక్కడ విద్యార్థులకు ఎస్సే రైటింగ్, ఎలక్యూషన్ ,క్విజ్ ,డిబేట్ పోటీలు కళాశాల స్థాయిలో నిర్వహించారు. ఇందులో మొదటి స్థానంలో వచ్చిన విద్యార్థుల్ని కాకినాడ ఎన్ఆర్సి లెవెల్ లో 9 కళాశాలల నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు .రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అక్కడ నిర్వహించిన ఎస్సే రైటింగ్ పోటీల్లో బి. ఎన్. పి. విశాలక్ష్మి మొదటి స్థానం, ఎలక్యూషన్ పి.సాయి రోహిత్ మొదటి స్థానం, డిబేట్లో జి. హేమలత, పి.చార్మిల దీక్షిత మొదటి స్థానంలో నిలిచారు. దీన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ విద్యార్థులకి అభినందనలు తెలియజేశారు. ఇదే విధంగా విద్యార్థులు చదువుతోపాటు కరక్యులర్ మరియు కోకర్యులర్ ఆక్టివిటీస్ లో ఉత్సాహంగా పాల్గొనాలని ,ఇలాంటి బహుమతులు మరెన్నింటినో పొందాలని విద్యార్థులని ఆశీర్వదించారు. చదువుతోపాటు ఇతర స్కిల్స్ కూడా స్టూడెంట్స్ కు ఈనాటి కాలంలో చాలా అవసరం అని ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు చక్కటి రచన పటిమ, వాక్చాతుర్యము అలవాటు అవుతుందని ,మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ రావడానికి ఇలాంటి పోటీలు చాలా అవసరమని, రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడంలో ముందంజలో ఉన్నదని తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు వారి ఉన్నతికి కళాశాలలోని ప్రతి అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తూ ఉంటామని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలియజేశారు. ఆర్.టి.ఐ యాక్ట్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులకు ఈ పోటీలకు కావలసిన తర్ఫీదివడమే కాకుండా వారిని కళాశాల స్థాయిలో పోటీలు నిర్వహించి, ఎన్ఆర్సి లెవెల్ లో కాకినాడకు పంపించారు. కాకినాడ పీఆర్ కళాశాలలో జరిగిన ఈ పోటీలకు విద్యార్థులను తీసుకొని డాక్టర్ ఎన్వి. రమణ హాజరయ్యారు. పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థుల్ని ఎన్ఆర్సి కళాశాల ప్రిన్సిపాల్ ఇతర కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.విద్యార్థులను వైస్ ప్రిన్సిపల్ వై.పద్మజ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఈసందర్భంగా అభినందించారు..

## చలో ఒంగోలు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి


రామచంద్రపురం, ఆగస్టు 2 (శ్రీచక్ర)ఈనెల 20 వతేది నుండి 24 వతేదివరకు ఒంగోలులో జరగనున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర 26 మహాసభలను జయప్రదం చేయాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజానాట్యమండలి పిలుపునిచ్చింది ఈమేరకు శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజానాట్యమండలి సమావేశం రామచంద్రపురం పట్టణంలో డాక్టర్ స్టాలిన్ నివాసంలో సీనియర్ కళాకారులు పూర్వపు జిల్లా అధ్యక్షులు బొడ్డుబుల్లి అబ్బాయి అధ్యక్షతన జరిగింది సమావేశంలో డాక్టర్ స్టాలిన్ మాట్లాడుతూ ఆగస్టు 20 నుండి 24 వరకు ఒంగోలులో జరిగే మహాసభలలో సాంస్కృతిక వేదిక మీద రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయని సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి ప్రజా కళాకారులు పాల్గొని ప్రస్తుతం భారతదేశంలో ఎదుర్కొంటున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా మార్క్సిజం వ్యాప్తికై మన కళారూపాలు తయారు చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహంతి లక్ష్మణరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బుర్రకథని ప్రదర్శించాలని మహాసభల ర్యాలీలో 1000 మంది కళాకారులచే ప్రదర్శన ఉంటుందని అన్నారు. కోనసీమ జిల్లా కన్వీనర్ సామ్యూల్ మాట్లాడుతూ మహాసభలలో వంద మంది కళాకారులచే విప్లవ అభ్యుదయ గేయాలపన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి అల్లూరి సీతారామరాజు బుర్రకథ దళం పదిమంది పాటల దళం ఉంటుందని తెలియజేశారు ఇంకా ఈ సమావేశంలో సిపిఐ కోనసీ మ జిల్లా సహాయ కార్యదర్శి రాము, గొర్రెల రావు, వి.విశర్మ , జె ఏసు రా జు , శారద ,ప్రేమానందం రాంబాబు ,మడగల రమణ చంద్రరావు ,భైరవ మహేశ్వరి , తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**రైతన్న బాగుంటే రాష్ట్రమంతా సుఖ సంతోషాలు**
**ఆగష్టు 15లోగా పీఎం ఫసల్ బీమా యోజనకు దరఖాస్తు చేసుకోండి**
**ఎమ్మెల్సీ పేరాబత్తుల, మంత్రి తండ్రి సత్యం**






రామచంద్రపురం, ఆగస్టు 2( శ్రీచక్ర)దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం సుఖశాంతులతో వర్ధిల్లుతుందని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ , మంత్రి తండ్రి సత్యం పేర్కొన్నారు. శనివారం ద్రాక్షారామ మార్కెట్ యార్డ్ లో ఆర్డిఓ అఖిల ఆధ్వర్యంలో జరిగిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం చేసిందన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో 24 వేల 67 మంది రైతులకు గాను,రూ.16 కోట్ల 84 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వము చేయని విధంగా కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలిచిందన్నారు. నియోజవర్గంలో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంత్రి సుభాష్ ముందస్తు చర్యలు చేపట్టడంతో ఏ ఒక్క ఎకరం పంట ఎండకుండా రైతులు లబ్ధి పొందారన్నారు. కాలువల్లో పూడికతీతలుతో పాటు, గట్లు పటిష్టం చేసామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు దిక్కుతోచని స్థితిలో గడిపారన్నారు. రైతాంగం పక్షాన అండగా ఉండి అన్నివేళలా ఆదుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ -పి ఎం కిసాన్ పథకం కింద రైతాంగానికి రూ.16.84 కోట్లు చెక్కును అందించడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు పంట పెట్టుబడి, సహాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పి ఎం కిసాన్ పథకం-అన్నదాత సుఖీభవ పథకాలు పేరుతో ఏడాదికి రూ.20 వేలు చొప్పున రైతు ఖాతాల్లోకి మూడు విడతలుగా జమ చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం, రైతు పక్షపాత ప్రభుత్వం అని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. గత వైసిపీ ప్రభుత్వం రైతులకు బకాయి పడ్డ రూ.1600 వేల కోట్లు కూటమి ప్రభుత్వం క్లియర్ చేసిందని, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులకు అన్ని విధాలుగా సహకారం అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత వైసిపీ ప్రభుత్వం కాలువల్లో పూడికలను సైతం తీయలేదని విమర్శించారు. ఒక విజనరీ, అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం ను సమానంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్ల పాటు అధికారం లో ఉంటే దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రం గా చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సూపర్ 6 లో కేవలం ఆడబిడ్డ నిధి పథకం మాత్రమే అమలు చేయాల్సి ఉందని అన్నారు. రామచంద్రపురం ఆర్డీవో అఖిల మాట్లాడుతూ రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రాఫ్ ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆగస్టు 15 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉన్నందున రైతులతో పాటు కౌలు రైతులు కూడా రూ. 76/- ఆన్లైన్, మీసేవ ద్వారా చెల్లించి ఇన్సూరెన్స్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, సర్పంచ్ అరుణ, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
ఆదివారం ఆగష్టు 03 2025

# లిక్కర్ లింక్స్

## విజయవాడ టూ దుబాయ్..,వయా ముంబై

విజయవాడ, ఆగస్టు 2, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ను దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం దుబాయ్, ముంబైలకూ వెళ్లినట్లుగా తెలుస్తోంది. దుబాయ్ లో లిక్కర్ స్కామ్ నిందితులు షెల్టర్ తీసుకున్నారు. అదే సమయంలో అక్కడికి పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ చేసినట్లుగా గుర్తించారు. వాటి ఆధారాలతో పాటు అక్కడ నిందితులు ఏం చేస్తున్నారో పూర్తి సమాచారం తెలుసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో షెల్ కంపెనీల ద్వారా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా గుర్తించారు. ఆ షెల్ కంపెనీల ఆచూకీ, డైరక్టర్ల వివరాలు.. వాటి గురించి పూర్తి సమాచారం సేకరించేందుకు ఓ టీం ముంబై వెళ్లింది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో మొత్తం నగదు చెలామణి గుట్టును సిట్ టీములు బయటకు లాగుతున్నాయి. మరో వైపు దర్యాప్తు కీలక దశకు చేరుకోవడంతో.. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు..సిట్ దర్యాప్తు బృందం పురోగతిని వివరించింది. తాజాగా బయటపడిన ఆధారాలు.. ఇంకా సోదాలు చేయాల్సిన ప్రాంతాలతో పాటు..మరో పది రోజుల్లో దాఖలు చేయాల్సిన అదనపు చార్జిషీటు గురించి కూడా చర్చించినట్లుగా తెలుస్తోంది. మరో నలుగురు పాత్ర బయటపడిందని.. వారిపై పక్కా ఆధారాలు ఉన్నాయని వారిని ఈ స్కామ్‌లో బలంగా చూపిస్తూ అదనపు చార్జిషీటు దాఖలుచేయాల్సిన అంశంపై చర్చించారు. ఈ అంశంలో ఎలాంటి చిన్న ఆధారాన్ని వదిలి పెట్టకుండా దర్యాప్తు చేయాలని.. సూత్రధారుల్ని కూడా అరెస్టు చేయాలని భావిస్తున్నారు. మరో పది రోజుల్లో దాఖలు చేయబోతున్న అదనపు చార్జిషీట్ లో ఉండబోయే నలుగురు కీలక వ్యక్తులు ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేరు ఎక్కువగా ప్రచారంలోకి వస్తోంది. కారణం ఏదైనా లిక్కర్ స్కామ్ పై ఆయన ఎక్కువగా మాట్లాడటం లేదు. చాలా మంది వైసీపీ నేతలు జైలుకెళ్తున్నారు. వారిని జగన్ వెళ్లి పరామర్శిస్తున్నారు కానీ లిక్కర్ కేసులో అరెస్టు అయిన వారిని మాత్రం పరామర్శించేందుకు వెళ్లడం లేదు. తనకు అత్యంత సన్నిహితులు అయిన మిథున్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి లాంటి వాళ్లు అరెస్టు అయినా వారిని పరామర్శించేందుకు జగన్ వెళ్లకపోవడం అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ లిక్కర్ కేసులో తన పేరు కూడా వినిపిస్తూండటం వల్లనే జగన్ వెళ్లడం లేదని చెబుతున్నారు. జగన్ అరెస్టు ప్రచారం కారమంగా ఇప్పటికే తన లీగల్ టీమ్ ను అప్రమత్తం చేసినట్లుగా తెలుస్తోంది. చార్జిషీటులో ఇప్పటికే తనపేరు ప్రస్తావించారు. కానీ ఇంకా నిందితుడిగా చేర్చలేదు. ఇలా నిందితుడిగా చేర్చిన వెంటనే ముందస్తు బెయిల్ పిటిషన్లు.. క్వాష్ పిటిషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లుగా చెబుతున్నారు. జగన్ ను నిందితుడిగా చేర్చినా అరెస్టు చేసే అవకాశాలు ఉండవు. ఇతర నిందితులకు.. అన్ని రకాల న్యాయపరమైన అవకాశాలు కల్పించినట్లే జగన్ కూడా సుప్రీంకోర్టు వరకూ వెళ్లే అవకాశాలు కల్పించిన తర్వాతనే అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మొత్తంగా వచ్చే పది రోజుల్లో.. లిక్కర్ స్కామ్‌లో సంచలన పరిణామాలు ఉండబోతున్నాయని ఏపీలో గట్టిగా ప్రచారం జరుగుతోంది. పీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి కోర్టులో సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ఫాం హౌస్ లో దొరికిన నగదుకు తనకు సంబంధం లేదని, కావాలని తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వెంటనే న్యాయస్థానం ఆ దొరికిన కరెన్సీ నోట్ల నెంబర్లను నోట్ చేయాలని కూడా రాజ్ కేసిరెడ్డి చెప్పారు. విజయవాడ న్యాయమూర్తి ఎదుట రాజ్ కేసిరెడ్డి కంటతడి పెట్టుకన్నారు. తనది కాని డబ్బును తనదేనంటూ సిట్ అధికారులు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు సంబంధం లేకపోయినా తనకు అంటగట్టే ప్రయత్నం చేస్తూ తనకు బెయిల్ రాకుండా చేసేందుకు సిట్ అధికారులు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఈ రకమైన ఆరోపణలకు దిగుతున్నారని కూడా రాజ్ కేసిరెడ్డి న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. దీంతో న్యాయమూర్తి వెంటనే ఆ నోట్లకు సంబంధించి వీడియోలు, ఫొటోలు తీయాలని సిట్ అధికారులను ఆదేశించారు.

# విష్ణుకుమార్ రాజు వ్యూహాత్మక మౌనం

విశాఖపట్టణం, ఆగస్టు2, ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు.. విశాఖ నార్త్ ఎమ్మెల్యేగా పొత్తుల్లో భాగంగా రెండో సారి గెలుపొందారు. మనిషి ఎప్పుడు నెమ్మదిగా సైలెంట్ గా ఉన్నట్లు కనిపిస్తారు.. నోరు తెరిస్తే చాలు తనలో ఉన్న ఫైర్ ఒక్కసారిగా బయటికి వచ్చి ఎదుటి వ్యక్తికి మాటలతోనే చమటలు పట్టిస్తారు.. అలాంటి ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యే ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. సీరియస్ గా మాట్లాడటం కంటే సన్యాసం బెటర్ అంటూ వైరాగ్యంగా మాట్లాడుతున్నారంట.. అధికారం చేతిలో ఉన్నా ఏమీ చేయలేకపోతున్నామని తెగ ఇదై పోతున్నారంట.. ఇంతకీ వెటకారానికి పరాకాష్ట అయిన ఆయన మనసులో ఏముంది? ఎందుకు అధికారం కంటే సన్యాసమే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు? రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న బీజేపీ ఎమ్మె?ల్యే విష్ణుకుమార్‌రాజు. విశాఖపట్నం రాజకీయం రూటే సపరేటు.. ఇక్కడ రాజకీయాలు ఎప్పుడూ విభిన్నంగానే ఉంటాయి.. అక్కడ రాజకీయాలు ఎలా ఉంటే నాయకులు ఇంకా ఎలా ఉంటారో అర్థం చేసుకోవచ్చు.. రాజకీయాలకే రాజకీయాన్ని నేర్పే విశాఖ నార్త్ ఎమ్మెల్యే బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఒంటరి అయిపోయినట్లు ఫీల్ అవుతున్నారంట ఇప్పుడు.. విశాఖ నార్త్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న ఆయన గత కొంతకాలంగా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. వేదిక ఏదైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తనలో ఉన్న ఫైర్ ని పక్కన పెట్టేసి సైలెంట్‌గా గడిపేస్తున్నారు. రాజకీయ నాయకుడిగా బ్రహ్మాండమైన ఎమ్మెల్యే పదవి చేతిలో ఉంది.. అధికారం ఉంది కాబట్టి నియోజకవర్గంతో పాటు ప్రభుత్వంలోనూ చక్రం తిప్పొచ్చు.. కానీ విష్ణుకుమార్ రాజు అసలు అధికారమే లేదు అన్నట్లు వైరాగ్యంతో మాట్లాడుతూ కాషాయ పార్టీలోనూ, కూటమి ప్రభుత్వంలో ఉండడం కంటే కాషాయం కట్టేసి సన్యాసిగా మారిపోవడం బెటర్ అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారంట. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు. ప్రస్తుత ఏపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామి.. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి కలిసి పోటీ చేసినట్లే 2024 ఎన్నికల్లో కూడా జనసేనతో కలిసి పోటీ చేయడంతో ప్రభుత్వంలో భాగస్వాములు అయ్యారు బిజెపి ఎమ్మెల్యేలు.. 2014 ఎన్నికల్లో కూటమితో జట్టు కట్టిన సమయంలో విశాఖ నార్త్ నియోజకవర్గం నుంచి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా గెలిచారు.. తర్వాత కూటమి నుండి చంద్రబాబు బయటికి వచ్చేయడంతో పదవి ఉన్న ప్రయోజనం లేకుండా పోయింది విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకి .. 2019 ఎన్నికల్లో విష్ణుకుమార్ పొత్తులు లేకుండా బీజేపీ నుంచి పోటీ చేసినా విశాఖ నార్త్ నుంచి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చేతిలో పరాజయం పాలయ్యారు.. అధికారం ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి అనే ధోరణి. 2024 ఎన్నికల్లో మళ్లీ కూటమితో జతకట్టడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేగా విష్ణుకుమార్ రాజు అధికారాన్ని నిలబెట్టుకున్నారు.. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుండి అధికారం ఉండి ఏమి లాభం పవర్ చూపించలేనప్పుడు.. అధికారం ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అనే ధోరణి విష్ణు కుమార్ రాజులో స్పష్టంగా కనిపిస్తుందంట.. 2019 ఎన్నికల నాటి నుండి ఇప్పటి వరకు విశాఖ నార్త్ నియోజకవర్గం వైసీపీ నాయకుడిగా కొనసాగుతున్న కేకే రాజు మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు ప్రస్తుత ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు.. నిన్న మొన్నటి వరకు కేకే రాజు విశాఖ నార్త్ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా మాత్రమే కొనసాగారు.. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఆ పార్టీలో ప్రమోషన్ పొంది ఇంకో మెట్టు ఎక్కారు.. 2019 ఎన్నికల తర్వాత దూకుడు పెంచిన కేకే రాజుని మళ్లీ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా చేయడంతో కట్టడి చేయాల్సింది పోయి, అధికార కూటమిలోని ఇతర నాయకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మండిపోతున్నట్లు కనిపిస్తుంది.. కేకే రాజును కట్టడి చేయలేని ఈ పదవి అధికారం ఎందుకు? దీనికంటే కాషాయం తీసుకుని రాజకీయ సన్యాసం తీసుకోవడమే బెటర్ అనే ధోరణిలో బహిరంగ వేదికలపైనే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు విశాఖ నార్త్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు తర్వాత భీమిలికి షిఫ్ట్ అయి విశాఖ నార్త్‌ను గాలికొదిలేశారు.. ఎమ్మెల్యేగా గెలవకపోలేయినా విశాఖ నార్త్ నియోజకవర్గం అనధికార ఎమ్మెల్యేగా కేకే రాజు నియోజకవర్గంలో తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజా సమస్యలను చూస్తూ నియోజకవర్గంలో తన బలమైన ముద్ర వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.. అప్పట్లో విశాఖ ఎయిర్‌పోర్టులో చంద్రబాబుని అడ్డుకున్న రాజు. కేకే రాజు ప్రస్తుతం అనధికారిక ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రాజు వైసిపి అధికారంలో ఉన్న సమయంలోనే విశాఖ పర్యటనకు వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబును విశాఖ ఎయిర్పోర్టులో అడ్డుకున్నారు? ఆ ఆందోళనకు నాయకత్వం వహించింది విశాఖ నార్త్ వైసీపీ నాయకుడు కేకే రాజు.. అంతేకాదు 2022లో విశాఖ వచ్చిన పవన్ కళ్యాణ్ ని సైతం వైసీపీ నాయకులు అడ్డుకున్నారు.. ఆ ఆందోళనకు ముందుండి నాయకత్వం వహించింది మళ్లీ కేకే రాజునే.. ఒక మాజీ ముఖ్యమంత్రిని మరో పార్టీ అధ్యక్షుడిని రెండుసార్లు విశాఖలో అడ్డుకుని అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఒక పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ప్రమోషన్ తో దూసుకుపోతూ ముందుకు వెళ్తున్న కేకే రాజు మీద ఎందుకు కేసులు పెట్టి అరెస్టు చేయడం లేదని బహిరంగంగానే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు.. రెండు పార్టీల అధినేతలను అడ్డుకున్న కేసులు ఉన్నా కూడా ఎందుకు ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ ఫీల్ అయిపోతున్నట్లు తెలుస్తుంది. కేకే రాజుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విష్ణుకుమార్. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ వేదికలపైన, పార్టీ వేదికల పైన విష్ణుకుమార్ రాజు ఓపెన్ అయిపోతూ కేకే రాజు మీద తీవ్రమైన విమర్శలు గుప్పిస్తున్నారు.. ప్రస్తుతం కూటమికి చెందిన ఇద్దరు అతిరథులకు గతంలో విశాఖ వచ్చినప్పుడు ఇబ్బంది పెట్టడానికి నాయకత్వం వహించిన కేకే రాజును అలా ఎందుకు వదిలేసారంటూ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ మధన పడిపోతున్నట్లు తెలుస్తుంది.. ముఖ్యంగా వైసిపి అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో పాటు ఇబ్బంది పడిన వారిలో ప్రస్తుత హోంమంత్రి అనిత కూడా ఉన్నారు? ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోం మంత్రి ముగ్గురు కూడా అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనుకుంటూ ఉంటే.. ఇంకా రాజకీయాల్లో అధికారం ఎందుకు అంటూ సన్నిహితులు దగ్గర విష్ణుకుమార్ రాజు వాపోతున్నారంట. విశాఖ నార్త్‌లో తనకు ఇబ్బందులు తప్పవని రాజు ఆందోళన. విశాఖ నార్త్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్నప్పుడే అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని, ఇప్పటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను అడ్డుకున్న కేకే రాజు 2024 ఎన్నికల తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నియమించడంతో కేకే రాజు పరపతి, దూకుడు పెరిగితే భవిష్యత్తులో విశాఖ నార్త్ నియోజకవర్గ నుండి ఆయనకు ఎదురు లేకుండా పోతుందని, అప్పుడు తనకు ఇబ్బందులు తప్పవని విష్ణుకుమార్ భావిస్తున్నారంట.. నుండి తనకు ఎదురు లేకుండా చూసుకోవాలంటే రాజకీయంగా బలంగా ఉన్న వైసిపి నాయకుడు కేకే రాజుని కట్టడి చేస్తే తప్ప భవిష్యత్తు ఉండదని ఆయన భావిస్తున్నారంట.. కేకే రాజు అరెస్ట్‌ని టార్గెట్‌గా పెట్టుకున్న విష్ణుకుమార్ రాజు. ఇప్పటికే లిక్కర్ కేసు తో పాటు ఇతర కేసుల్లో వైసిపి నాయకులను అరెస్టులు చేసి జైలుకు పంపిస్తున్న కూటమి ప్రభుత్వం ఎందుకు కేకే రాజు విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుంది అని సన్నిహితుల దగ్గర విష్ణుకుమార్ రాజు అంటున్నట్లు సమాచారం.. కేకే రాజు మీద ఉన్న అసంతృప్తిని బాహాటంగానే బయటపెడుతున్న విష్ణుకుమార్ రాజు ఆయన్ని అరెస్టు చేసేంతవరకు ఊరుకునేలాగా లేరు అని లోకల్ నాయకులు మాట్లాడుకుంటున్నారు.. కేకే రాజు విషయంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కాని.. అధికారం ఉండి ఏం ప్రయోజనం అధికారం కంటే కాషాయం కట్టి సన్యాసుల్లో కలిసిపోవడం బెటర్ అన్నట్లు విశాఖ నార్త్ బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భావిస్తున్నారంట

# ఫేస్ రికగ్నైజేషన్ కెమెరాలు

ఏలూరు, ఆగస్టు 2, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పాత నేరస్థులను పట్టుకునేందుకు ఏలూరు జిల్లా పోలీసులు ఒక కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు. నేరస్థులను గుర్తించేందుకు నగరంలో పలు ప్రాంతాల్లో ఫేస్‌రికగ్నిషన్ ఫీచర్ కలిగిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరా కంటపడిన పాత నేరస్థులు ఇట్టే పోలీసులకు దొరికి పోతున్నారు. నగరంలో ఏర్పాటు చేసిన కెమెరాలకు పాత నేరస్థుల ఫోటోలతో పాటు డేటాను యాడ్ చేసి ఉండడంతో.. నిందితులు ఆ కెమెరా ముందుకు వచ్చినప్పుడు పేస్‌రికగ్నిస్ ద్వారా వాళ్లను గుర్తుపట్టి ఆ కెమెరాలు వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్ రూంకు సమాచారం అందిస్తుంది. దీంతో, పోలీసులు అప్రమత్తమై ఆ ప్రదేశానికి వెళ్లి పాత నేరస్థులను అదుపులోకి తీసుకుంటున్నారు. ఇలానే 24 కేసుల్లో నిందితుడిగా ఉన్న కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్‌కుమార్ అనే పాత నేరస్థుడు పోలీసులకు పట్టుబడ్డాడు.కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్‌కుమార్‌పై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఇంటి దొంగతనాలు, ఇతర దొంగతనాలు కలిసి మొత్తం 24 పైగా కేసులు ఉన్నాయి. అయితే జిల్లాలో తనపై కేసులు పెరిగిపోవడంతో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు లక్ష్మన్ ఏలూరు జిల్లాకు షిఫ్ట్ అయ్యాడు. గత కొన్ని రోజులుగూ అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో లక్ష్మణ్ ఒక రోజు పని నిమిత్తం ఏలూరు రైల్వే స్టేషన్‌కు పరిసరాల్లోకి వెళ్లాడు. అక్కడ ఉన్న కెమెరాలు లక్ష్మణ్‌ను గుర్తించి వెంటనే ఏలూరు కమాండ్ కంట్రోల్‌రూంకు సమాచారం అందించాయి. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి ఒక కానిస్టేబుల్‌ను పంపించారు. అయితే లక్ష్మణ్ అక్కడ కనిపించలేదు.. దీంతో తమ దగ్గర ఉన్న ఫోన్ నెంబర్‌తో లక్ష్మణ్‌కు ఫోన్ చేసి అడగ్గా అతను మొదట పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినా.. తర్వాత ఏలూరు ఉన్నట్టు తెలిపాడు. దీంతో ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఉత్తరాంధ్ర వెలుగులు

విశాఖపట్టణం, ఆగస్టు2, ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ విమానాశ్రయానికి ముహూర్తం ఖరారయింది. 2026లోనే ఈ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రిగా ఇదే ప్రాంతానికి చెందిన యువ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఉండటంతో ఇక ఈ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి అధికారులు రేయింబవళ్లూ కష్టపడుతున్నారు. మంత్రి ఇలాకాలో అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి చేసి వీలయితే ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి.అయితే విశాఖపట్నం ఎయిర్ పోర్టు కు ప్రత్యామ్నాయంగా ఈ భోగాపురం విమానాశ్రయం రూపుదిద్దుకోవడం, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా మారడంతో విమానల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశముంది. ఇతరదేశాలకు వెళ్లాలంటే ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరుకు వచ్చివెళ్లాల్సిఉంది.కానీ ఇకపై ఈ విమానాశ్రయం నుంచి రద్దీని బట్టి నేరుగా ఇతరదేశాలకు విమానాలను ప్రయివేటు సంస్థలు నడిపే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు.దీనివల్లసమయం తగ్గడంతో పాటు ప్రయాణ ఖర్చు కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఇక భోగాపురం విమానాశ్రయం పనులు వేగంగా పూర్తి కావస్తుండటంతో ఆచుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి... అక్కడ భూములు కొనుగోలు చేయలేని పరిస్థితి. అనేక రియల్ ఎస్టేట్ సంస్థలు వెలిశాయి. వెంచర్లు వేయడంతో చకచక అమ్ముడుపోయాయి. దీంతో పాటు తే భోగాపురం విమానాశ్రయం రాకతో చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఏపీ స్కూబా డైవింగ్ సంస్థకు చింతపల్లి తీరంలో టూరిజం కాటేజీలను కేటాయించారు. ఈ మేరకు కాటేజీల పునర్నిర్మాణం జరుగుతోంది.నాలుగున్నర ఎకరాల్లో దీనిని చేపట్టారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక శాఖకు 80 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ 80 ఎకరాల భూమిలో.. ఒబెరాయ్ సంస్థకు 40 ఎకరాలు.. మై కేర్ సంస్థకు 40 ఎకరాలు చొప్పున ఇచ్చారు. వీటికి తోడుగా ఫైవ్ స్టార్ హోటల్స్ కూడా రానున్నాయి. భోగాపురం, భీమిలి మండలాల్లో ఏర్పాటు అవుతున్నాయి. జీఎంఆర్ సంస్థ 500 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఆనుకుని ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించనుంది.వంద కోట్ల రూపాయలతో ఓ ప్రైవేట్ బీచ్ ఫ్రంట్ రిసార్ట్ నిర్మాణం కూడా మొదలైంది. దాదాపుగా రూ.150 కోట్లతో ఎయిర్‌పోర్ట్ దగ్గర కన్వెన్షన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. ఇప్పటికే తాజ్ హోటల్‌ను భీమిలి మండలంలో నిర్మించాలని నిర్ణయించడంతో ఇక ఇక్కడ అభివద్ధిని ఆపడంఎవరి తరమూ కాదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఒకవైపు 16వ జాతీయ రహదారి ఉండటం, మరోవైపు అందమైన, అందర్ని ఆకట్టుకునే సముద్రతీరం కూడా ఉండటంతో అదనపు ఆకర్షణగా మారనుంది. వీఎంఆర్‌డీఏతో పాటు ప్రభుత్వ శాఖలు ప్రయాణికులు సులువుగా చేరుకోవడానికి వీలుగా పదిహేను లింక్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. విశాఖపట్నం తీర రోడ్డును కూడా ఆరు వరుసలుగా విస్తరించాలని భావిస్తున్నారు.దీంతో పాటు భోగాపురం విమానాశ్రయం దగ్గర వంద ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది ప్రభుత్వం. భోగాపురంతో పాటుగా ఆనందపురం, భీమిలి, పూసపాటిరేగ, తగరపువలస వంటి ప్రాంతాల్లో టౌన్‌షిప్‌ల నిర్మాణానికి రియల్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందదనడంలో అతిశయోక్తి లేదు.

# మైనింగ్ కు బ్రేక్...

నెల్లూరు, ఆగస్టు 2, నెల్లూరు తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రాజకీయమేనని అంటున్నారు. ఇకపై తాను మైనింగ్ నుంచి పూర్తిగా తప్పుకుంటున్నానని వేమిరెడ్డి ప్రకటించారు. క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణ ఆలోచన విరమించుకుంటున్నానని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. తనకు మైనింగ్ చేసే ఉద్దేశ్యమే లేదన్నారు. అలాగే క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలన్న ఆలోచనను కూడా విరమించుకుంటున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో బలమైన నేతగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆవిర్భవించారు. 2019 ఎన్నికలకు ముందే జగన్ పార్టీలో ఆయన చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తర్వాత 2019 నుంచి 2024 వరకూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీలో కీలకంగానే వ్యవహరించారు.రైతన్నలకు ఒకే రోజు తీపికబురు సేవా కార్యక్రమాలతో... వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవా కార్యక్రమాలతో నెల్లూరు జిల్లా ప్రజలకు అందరికీ సుపరిచితులు. ఆయన నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తాను ఎంపీ కాకముందు నుంచే తాగునీటి పథకాలను ప్రారంభించారు. గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించేవారు. వీపీఆర్ ఫౌండేషన్ పేరుతో ఆయన సేవా కార్యక్రమాలను నిర్వహించుతూ వచ్చారు. కానీ 2019కి ముందు ఆయనకు రాజకీయాల్లోకి రావాలని గుబులు రేగి వైసీపీలో చేరి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే 2019 నుంచి 2024 వరకూ నెల్లూరు జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి పొసిగేది కాదు. దీంతో గ్యాప్ పెరిగింది. దీంతో పాటు తాను కోరిన స్థానాలు ఇవ్వకపోవడంతో ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరి 2024 లో నెల్లూరు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు.అయితే ఆయన మీద పదే పదే మైనింగ్ ఆరోపణలు వస్తున్నాయి. సొంత పార్టీ నేతలతో పాటు ప్రత్యర్థిపార్టీ నేతలు కూడా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుండటం ఆయనను కలసి వేసిందంటున్నారు

# కమలం పట్టుకోనున్నవెల్లంపల్లి



విజయవాడ, ఆగస్టు2, ఏపీలోరాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. రోజుకో మలుపు తిరుగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనం చేసేందుకు కూటమి ప్రయత్నిస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో 2029 ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. ఒకవైపు మద్యం కుంభకోణానికి సంబంధించి అరెస్టులు జరుగుతున్నాయి. ఇంకోవైపు జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బల ప్రదర్శనకు దిగుతున్నారు. అయితే అరెస్టు భయంతోనే జగన్మోహన్ రెడ్డి అలా చేస్తున్నారని కూటమి చెపుతోంది. అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో అయితే ఉంది. పార్టీలో ఉన్న చాలామంది సీనియర్లు సైలెంట్ అయ్యారు. అవకాశం ఉన్నవారు కూటమి పార్టీల్లో చేరారు. ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కూటమి పార్టీల్లో చేరారు. ఇప్పుడు మరో నేత పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. భవిష్యత్తును అంచనా వేసుకుని సదరు నేత బిజెపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చాలామంది బిజెపి నేతలు ఈసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అయితే కేంద్రమంత్రిగా వ్యవహరించిన సుజనా చౌదరి లాంటి నేతలు.. ఈసారి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. కేవలం రాష్ట్ర క్యాబినెట్లో చోటు దక్కుతుందని భావించి ఎమ్మెల్యే పదవివైపు వచ్చారు. అయితే సమీకరణల దృష్ట్యా ఆయనకు అవకాశం దక్కలేదు. ఇటువంటి తరుణంలో కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లిపోతే మేలన్న నిర్ణయానికి వచ్చారు. రాజ్యసభకు నామినేటెడ్ అయి కేంద్ర మంత్రివర్గంలో చేరేందుకు ఆయన ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. అదే జరిగితే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో బిజెపికి సరైన నాయకత్వం అవసరం. ప్రస్తుతం బిజెపి గెలిచిన 8 అసెంబ్లీ స్థానాలను ఆ పార్టీ నిలబెట్టుకోవాలని చూస్తోంది. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే పొత్తులో భాగంగా మరికొన్ని సీట్లు అడిగే అవకాశం ఉంది. అయితే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కొత్త నాయకత్వాన్ని తయారు చేసుకునే పనిలో పడింది బిజెపి.అయితే గత కొంతకాలంగా విజయవాడనగరానికి చెందిన మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పార్టీ మారుతారని ప్రచారం నడుస్తోంది. ఆయన గతంలో బిజెపిలో పని చేశారు. ప్రస్తుత అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కు అత్యంత సన్నిహితుడు కూడా. 2009లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వెల్లంపల్లి. ఆ ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అయితే 2014 ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో.. దేవాదాయ శాఖ మంత్రిగా వ్యవహరించారు. అయితే 2024 ఎన్నికల్లో శ్రీనివాసరావును తన సొంత నియోజకవర్గాన్ని కాదని.. పక్క నియోజకవర్గానికి పంపించారు. అయినా వెల్లంపల్లి ఓడిపోవాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు.



# స్పోర్ట్స్ న్యూస్

## 2025 ఆసియా కప్ లో బుమ్రా ఆడటం కష్టమే



భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ జస్రీప్రీత్ బుమ్రా ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5వ టెస్ట్ మ్యాచ్ ఆడటం లేదు. కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతున్న సిరీస్‌లోని కీలకమైన చివరి టెస్టులో బుమ్రా లేడు.

వాస్తవానికి చివరి టెస్ట్ నుంచి అతడికి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. బుమ్రా త్వరలో జరగనున్న ఆసియా కప్‌లో ఆడటం కష్టమేనని వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో నిర్వహిస్తున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో కేవలం 3 టెస్టులు మాత్రమే బుమ్రా అందుబాటులో ఉంటాడని సిరీస్ కు ముందే బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్లుగానే స్టార్ పేసర్ మూడు టెస్టులు మాత్రమే ఆడాడు, రెండు టెస్టులకు అందుబాటులో లేడు. శుక్రవారం ప్రారంభమైన చివరి టెస్టు జట్టు నుంచి బుమ్రాను రిలీజ్ చేశారు. ముఖ్యమైన విషయం ఏంటంటే, కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు కూడా బుమ్రా రాలేదు. ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం ఈ టెస్టు ఆడటం లేదు. కానీ బుమ్రాలా కాకుండా స్టోక్స్ తన జట్టుతోనే ఉన్నాడు. ఆల్ రౌండర్ ప్రాక్టీస్ సెషన్‌లకు హాజరయ్యాడు. కానీ జస్ప్రీత్ బుమ్రా ఆ పని చేయలేదు. వర్క్‌లోడ్ కింద జస్ప్రీత్ బుమ్రా ఆసియా కప్ నుంచి సైతం దూరంగా ఉండే అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఆ వెంటనే అక్టోబర్ 2 నుండి వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దాంతో బుమ్రాపై ఓవర్ లోడ్ ఉండకూడదని, టెస్ట్ సిరీస్ కోసం పేసర్ కావాలనుకుంటే ఆసియా కప్ నుంచి తనకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. "ఇది కష్టమైన నిర్ణయం అని చెప్పవచ్చు. బుమ్రాకు టెస్ట్ క్రికెట్ అంటే ఇష్టం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కూడా మనకు చాలా ముఖ్యం. టీ20 విషయానికొస్తే జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడు. ఇది టీ20 ప్రపంచ కప్ కోసం భారత్‌కు కీలకమైన సిరీస్ కానున్నాయి" అని న్యూస్ ఏజెన్సీ పీటీఐ వర్గాల సమాచారం అని రాసుకొచ్చింది. గత టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నివేదికలో ఉటంకిస్తూ, "ఒకవేళ జస్ప్రీత్ బుమ్రా 2025 ఆసియా కప్ ఆడితే కనుక అహ్మదాబాద్‌లో జరిగే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండడు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ కోసం జట్టులో బుమ్రా అవసరం ఉంటుందని అందరికీ తెలుసు. అతను ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకుంటాడు. విండీస్ సిరీస్ వదులుకోవాలంటే ఆసియా కప్ లో బుమ్రాను చూడవచ్చు" అని పీటీఐ పేర్కొంది.

## సత్తాచాటిన భారత బౌలర్లు

### ఇంగ్లాండ్ 247 ఆలౌట్

ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు రసవత్తరంగా జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ ను నిలువరించిన భారత్.. తమ రెండో ఇన్నింగ్స్ ను మెరుగ్గా ప్రారంభించింది. శుక్రవారం రెండోరోజు ఆటముగిసేసరికి రెండో ఇన్నింగ్స్ లో భారత్ 18 ఓవర్లలో రెండు వికెట్లకు 75 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ సూపర్ ఫిఫ్టీ (49 బంతుల్లో 51 బ్యాటింగ్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) సూపర్ టచ్ లో కనిపించాడు. క్రీజులో అతనితోపాటు నైట్ వాచ్ మన్ ఆకాశ్ దీప్ (4 బ్యాటింగ్) ఉన్నాడు. ఓవరాల్ గా ఇండియా ఆధిక్యం 52 పరుగులకు చేరుకుంది. ఓపెనర్ కేటఎల్ రాహుల్ (7), సాయి సుదర్శన్ (11) విఫలమయ్యారు. జోష్ టంగ్, గస్ అట్కిన్సన్ చెరో వికెట్ తీశారు. శనివారం మొత్తం బ్యాటింగ్ చేసి, వీలైనంత ఎక్కువగా టార్గెట్ ను ఇంగ్లాండ్ కు విధించాలని టీమిండియా భావిస్తోంది. అంతకుముందు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, ఇండియా 224 పరుగులు చేసింది. ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. పేసర్లకు స్వర్గధామమైన ఈ వికెట్ పై బౌలర్లు శుక్రవారం పండుగ చేసుకున్నారు. రెండో రోజు ఏకంగా 16 వికెట్లు నేలకూలడం విశేషం. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 204/6 తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇండియా.. మరో 20 జోడించి మిగతా నాలుగు వికెట్లు కోల్పోయింది. కరుణ్ నాయర్ తన అర్ధ సెంచరీకి మరో ఐదు పరుగులు జోడించి ఔటవగా, గస్ అట్కిన్సన్ భారత లోయర్ ఆర్డర్ ను కకావికలం చేశాడు. వాషింగ్టన్ సుందర్ (26)లతోపాటు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసి, ఫైఫర్ పూర్తి చేసుకున్నాడు. దీంతో భారత ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. మిగతా బౌలర్లలో జోష్ టంగ్ కు ఒక వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ అదిరే ఆరంభం దక్కింది. ఓపెనర్లు జాక్ క్రాలీ (64), బెన్ డకెట్ (43) జట్టుకు శుభారంభాన్నిచ్చారు. తొలి వికెట్ కు వేగవంతంగా ఆడి 77 బంతుల్లోనే 92 పరుగులు జోడించారు. అయితే డకెట్ వికెట్ తీసిన ఆకాశ్ దీప్ బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ప్రసిధ్ నాలుగు, సిరాజ్ మూడు వికెట్లతో చెలరేగి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ ను దెబ్బ తీశారు. మిడిలార్డర్ బ్యాటర్ హేరీ బ్రూక్ అద్భుతమైన ఫిఫ్టీ (53)తో చెలరేగడంతో ఇంగ్లాండ్ కు 23 పరుగుల ఆధిక్యం దక్కింది. ఈ మ్యాచ్ లో కేవలం ముగ్గురు పేసర్లు మాత్రమే బరిలోకి దిగగా, వారే ఇంగ్లాండ్ ఆలౌట్ చేయడం విశేషం. ఇక ఇంగ్లాండ్ వెటరన్ పేసర్ క్రిస్ వోక్స్ గాయం కారణంగా ఈ టెస్టులో అందుబాటులో ఉండటం లేదు. దీంతో ముగ్గురు పేసర్లతోనే ఇంగ్లాండ్.. రెండో ఇన్నింగ్స్ లో బౌలింగ్ చేయించనుంది. ఇక వీలైనంత ఎక్కువ పరుగులు చేసి, ఇంగ్లాండ్ కు కాస్త కష్ట సాధ్యమైన టార్గెట్ నిర్దేశించాలని టీమిండియా పట్టుదలగా ఉంది. అలాగే ఈ మైదానంలో అత్యధిక ఛేదన 263 కావడం విశేషం. ఇంగ్లాండ్ కు అంతకంటే ఎక్కువ టార్గెట్ విధించాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.



## సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం

ప్రస్తుతం ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ చివరి దశకు చేరుకుంది. ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో ఇరు జట్ల మధ్య మాటల యుద్ధం, వాదనలు సర్వసాధారణంగా మారాయి. రెండో రోజు ఆటలో కూడా అదే పరిస్థితి కనిపించింది. సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆ తర్వాత మ్యాచ్ లో మరింత ఉద్రిక్తతను పెంచింది. రెండో రోజు ఆట ముగింపులో టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ సాయి సుదర్శన్, ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సాయి సుదర్శన్ అవుట్ అయి పెవిలియన్ వైపు వెళున్నప్పుడు, డకెట్ ఏదో అనడంతో ఈ గొడవ మొదలైంది. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట చివరి సెషన్‌లో, భారత రెండో ఇన్నింగ్స్ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 18వ ఓవర్‌లో, గస్ అట్కిన్సన్ బౌలింగ్‌లో సాయి సుదర్శన్‌ను ఎల్బీడబ్ల్యూగా అంపైర్ అవుట్ ఇచ్చాడు. సుదర్శన్ డీఆర్ఎస్ తీసుకున్నప్పటికీ మూడో అంపైర్ కూడా అవుట్ అని నిర్ధారించాడు. దీంతో సాయి సుదర్శన్ నిరాశగా పెవిలియన్ వైపు నడుస్తున్నాడు. అదే సమయంలో, ఫీల్డింగ్ చేస్తున్న బెన్ డకెట్ సాయి సుదర్శన్‌ను ఉద్దేశించి ఏదో అన్నాడు. ఆ మాటలు విని సుదర్శన్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి, డకెట్‌కు గట్టిగా బదులిచ్చాడు. ఆ తర్వాతే అతను పెవిలియన్‌కు వెళ్లాడు. వారి మధ్య సంభాషణ ఏమిటనేది స్పష్టంగా తెలియకపోయినా, ఈ సంఘటన మ్యాచ్‌లో ఉద్రిక్తతను మరింత పెంచింది. రెండో రోజు ఆటలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య చాలా వాదనలు జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. టెస్ట్ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన భారతీయ బౌలర్లలో సిరాజ్ 19వవాడు. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి, భారత జట్టు తమ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఈ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడి, 49 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 51 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. అతనితో పాటు నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్‌దీప్ సింగ్ క్రీజులో ఉన్నాడు. మూడో రోజు ఆటలో జట్టును ముందుకు నడిపించే భారీ బాధ్యత ఇప్పుడు యశస్వి జైస్వాల్‌పై ఉంది.




## కోహ్లీ రికార్డును బద్దలు కొట్టిన శుభ్‌మన్ గిల్




ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ నుంచి టీమ్‌ఇండియా కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్.. ఆటగాడిగానూ తన ఆటతో రికార్డులు బద్దలు కొడుతున్నాడు. ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో పరుగుల జాబితాలో భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీని అధిగమించాడు. ప్రస్తుతం జరుగుతున్న అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ప్రదర్శన అసాధారణమైనది. ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటివరకు 722 పరుగులు చేయగా.. యావరేజ్ 90గా ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన ఒకే మ్యాచ్‌లో అతని రికార్డు బద్దలు కొట్టిన 430 పరుగులు చేసి.. అలన్ బోర్డర్‌తో పాటు రెండు ఇన్నింగ్స్‌లలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన రెండవ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారతదేశం తరపున కెప్టెన్‌గా అత్యధిక పరుగులు చేసిన విరాట్ కోహ్లీ 2016 రికార్డును కూడా గిల్ బద్దలు కొట్టాడు. ఒకే సిరీస్‌లో అతను నాలుగు సెంచరీలు సాధించి, సునీల్ గవాస్కర్, డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల రికార్డులను సమం చేశాడు. ఈ సిరీస్‌లో గిల్ ఫామ్ భారతదేశానికి చాలా కీలకంగా ఉంది. స్టార్ బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్‌తో కలిసి, విదేశాల్లో టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి భారతీయ పార్ట్‌నర్స్‌గా నిలిచారు. గత 50 ఏళ్లలో ఏ టీమ్‌ఇండియా బ్యాటింగ్ పార్ట్‌నర్స్ కూడా ఈ ఘనత సాధించలేదు. బ్యాటింగ్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో బౌలర్లు ఇబ్బంది పడుతున్నప్పటికీ గిల్ నిలకడ భారతదేశాన్ని ఆటలో నిలిపాడు. ఇప్పుడు తాజాగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పరుగుల జాబితాలో విరాట్ కోహ్లీని అధిగమించాడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్.

## రూట్ నుంచి అంతటి తీవ్ర ప్రతిస్పందనను ఊహించలేదు

### జో రూట్ తో వాగ్వాదం పై ప్రసిద్ధ్ కృష్ణ క్లారిటీ

ఓవల్ టెస్టులో భారత యువ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ, ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ మధ్య జరిగిన మాటల యుద్ధం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రసిద్ధ్ కృష్ణ రూట్‌ను కవ్విస్తూ మాట్లాడటం, అందుకు రూట్ తీవ్రంగా స్పందించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ ఘటన ఒక వ్యూహంలో భాగమేనని, కానీ రూట్ అంతలా స్పందిస్తాడని తాను ఊహించలేదని ప్రసిద్ధ్ కృష్ణ తెలిపాడు. ఓవల్ టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటింగ్ సమయంలో ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ వేస్తున్నప్పుడు జో రూట్ క్రీజులోకి వచ్చాడు. రూట్ ఇంకా పరుగులేమీ చేయకముందే, ప్రసిద్ధ్ కృష్ణ అతడిని ఉద్దేశించి కొన్ని మాటలు అన్నాడు. స్టంప్ మైక్‌లో ఆ మాటలు సరిగా వినబడలేదు కానీ, తాను రూట్‌తో మీరు మంచి ఫామ్‌లో ఉన్నారు అని చెప్పానని ప్రసిద్ధ్ కృష్ణ వివరించాడు. ఈ మాటలకు రూట్ కోపంతో బదులివ్వడం చూసి ప్రసిద్ధ్ కృష్ణ ఆశ్చర్యపోయాడు. ఈ ఘటన తర్వాత అంపైర్ కుమార్ ధర్మసేన జోక్యం చేసుకుని ప్రసిద్ధ్ కృష్ణతో మాట్లాడారు. అప్పుడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ కూడా అంపైర్‌తో వాదించారు. ఇంగ్లాండ్ అసిస్టెంట్ కోచ్ మార్కస్ ట్రెస్కోతిక్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ రూట్‌ను కవ్విస్తే, అతడు ఇలాగే బదులిస్తాడని వ్యాఖ్యానించాడు. రూట్‌ను కవ్వించడం అనేది తమ వ్యూహంలో భాగమేనని ప్రసిద్ధ్ కృష్ణ చెప్పాడు. బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టి వారి దృష్టిని మరల్చడానికి ఇలా చేయడం తనకు అలవాటేనని తెలిపాడు. అయితే, రూట్ లాంటి గొప్ప ఆటగాడు ఇంతలా స్పందిస్తాడని ఊహించలేదని చెప్పాడు. ఈ ఘటన కేవలం ఆటలో భాగమని, రూట్‌తో తనకు మంచి స్నేహం ఉందని కూడా ప్రసిద్ధ్ కృష్ణ స్పష్టం చేశాడు. ప్రసిద్ధ్ కృష్ణ కవ్వించిన తర్వాత, రూట్ ఒక బౌండరీ కొట్టి గట్టిగా బదులిచ్చాడు. కానీ, ఆ తర్వాత రూట్ ఎక్కువసేపు క్రీజ్‌లో నిలబడలేకపోయాడు. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో 29 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు, ముఖ్యంగా ప్రసిద్ధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్ చెరో నాలుగు వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు.

## సచిన్ రికార్డును బద్దలు కొట్టిన జో రూట్




ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ జో రూట్ భారత్‌తో జరుగుతున్న ఓవల్ టెస్ట్‌లో ఒక గొప్ప రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 29 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాడు. స్వదేశంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఓవల్ టెస్ట్‌లో రూట్ తన కెరీర్‌లో 84వ హోమ్ టెస్ట్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేయడం ద్వారా అతను స్వదేశంలో మొత్తం 7224 పరుగులు పూర్తి చేశాడు. సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో ఆడిన 94 హోమ్ టెస్ట్‌లలో 7216 పరుగులు చేశారు. ఈ గణాంకాలతో రూట్ ఇప్పుడు హోమ్ టెస్ట్‌లలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ జాబితాలో రూట్ కంటే ముందు ఉన్నది కేవలం ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రమే. పాంటింగ్ 92 హోమ్ టెస్ట్‌లలో 7258 పరుగులు సాధించాడు. ఓవల్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో రూట్ గనుక మరో 35 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, అతను పాంటింగ్‌ను కూడా అధిగమించి, కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడు. ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 51 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు, అతనికి నైట్‌వాచ్‌మ్యాన్ ఆకాశ్‌దీప్ సింగ్ తోడుగా ఉన్నాడు. అంతకుముందు, ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. ఓవల్ పిచ్ బ్యాట్స్‌మెన్‌లకు అనుకూలంగా ఉందని భావిస్తున్నారు, కాబట్టి జో రూట్‌కు రికీ పాంటింగ్ రికార్డును బద్దలు కొట్టడానికి ఇది ఒక మంచి అవకాశం. అతను గనుక రెండో ఇన్నింగ్స్‌లో కూడా రాణిస్తే, టెస్ట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు అతని పేరు మీద నమోదు అవుతుంది.

హోమ్ టెస్ట్‌లలో టాప్ 5 బ్యాట్స్‌మెన్

1. రికీ పాంటింగ్: 92 మ్యాచ్‌లు, 7258 పరుగులు
2. జో రూట్: 84 మ్యాచ్‌లు, 7224 పరుగులు
3. సచిన్ టెండూల్కర్: 94 మ్యాచ్‌లు, 7216 పరుగులు
4. మహేల జయవర్ధనే: 81 మ్యాచ్‌లు, 7167 పరుగులు
5. జాక్వెస్ కాలిస్: 88 మ్యాచ్‌లు, 7035 పరుగులు

## కేఎల్ రాహుల్ %-% అంపైర్ మధ్య మాటల యుద్ధం


ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఆఖరి టెస్ట్ మ్యాచ్‌లో మైదానంపై వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అసలు మూడో టెస్టు మ్యాచ్ నుంచి ఇరు జట్ల మధ్య ఎప్పుడూ ఏదో ఒక చిన్నపాటి వాగ్వాదం జరుగుతూనే ఉంటుంది. అదే విధంగా ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో, ఒక చిన్న ఘటన ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య పెద్ద వాదనకు దారితీసింది. భారత వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్, అంపైర్ కుమార్ ధర్మసేన మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్ సమయంలో 22వ ఓవర్లో భారత యువ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ, బ్యాట్స్‌మెన్ జో రూట్‌కి బౌన్సర్ వేశాడు. ఆ బంతి తర్వాత, ఇద్దరి మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత రూట్, ప్రసిద్ధ్ బౌలింగ్ లో ఫోర్ కొట్టి ఏదో కామెంట్ చేశాడు. దీనికి ప్రసిద్ధ్ కూడా మళ్లీ బదులిచ్చాడు. ఈ వివాదం పెరుగుతున్నదని గ్రహించిన అంపైర్ కుమార్ ధర్మసేన జోక్యం చేసుకుని, ప్రసిద్ధ్ కృష్ణను హెచ్చరించారు. ఈ సంఘటన తర్వాత, ప్రసిద్ధ్ తో పాటు రూట్‌ని హెచ్చరించనందుకు కేఎల్ రాహుల్ అంపైర్ ధర్మసేనపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. రాహుల్, అంపైర్‌ను "మేము ఏం కావాలనుకుంటున్నారు? ఏమి మాట్లాడకుండా సైలెంట్‌గా ఆడాలా?" అని ప్రశ్నించాడు.

# అందం కోసం నెయిల్ పాలిష్ వాడుతున్నారా.. ఈ క్యాన్సర్లు రావడం పక్కా!




నెయిల్ పాలిష్‌ను మహిళలు ముఖ్యంగా తమ అందాన్ని పెంచుకోవడానికి ఉపయోగిస్తారు. వివిధ రంగులు, డిజైన్‌లు అందుబాటులో ఉండటంతో, చాలా మంది దీన్ని అందం కోసం తప్పనిసరిగా ఉపయోగిస్తున్నారు. అయితే, దీని వినియోగం వల్ల కొన్ని అనర్థాలు కూడా కలగవచ్చు. నెయిల్ పాలిష్‌లో ఉండే రసాయనాలు, దీన్ని తొలగించేందుకు ఉపయోగించే నెయిల్ రిమూవర్లు, దీర్ఘకాలిక ఉపయోగం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను గమనించాలి. అవేంటో చూద్దాం.. కెమికల్ ఎలర్జీలు : నెయిల్ పాలిష్‌లో ఫార్మాల్డిహైడ్, టోల్యూయిన్, డిబ్యూటైల్ ఫథాలేట్ (ఆఃఖ) వంటి హానికరమైన రసాయనాలు ఉంటాయి. ఇవి కొంతమందిలో అలర్జీ రియాక్షన్లు కలిగించవచ్చు. కొంతమంది నెయిల్ పాలిష్ వేసిన వెంటనే దద్దుర్లు, చర్మం ఎర్రబారటం, పొక్కులు వంటి సమస్యలను ఎదుర్కొంటారు. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారికి ఈ రసాయనాలు హాని కలిగించవచ్చు. నెయిల్ పాలిష్‌ను తరచుగా వాడడం వల్ల గోర్లు బలహీనపడతాయి. పాలిష్‌లోని రసాయనాలు గోర్లలో తేమను తగ్గించి అవి పగిలిపోయేలా చేస్తాయి. దీన్ని నివారించడానికి, నెయిల్ పాలిష్ వాడకానికి మధ్య విరామం ఇవ్వడం ఉత్తమం శ్వాసకోశ సమస్యలు: నెయిల్ పాలిష్ నుండి వచ్చే వాసన కొంతమందికి ఊపిరితిత్తుల సమస్యలు కలిగించవచ్చు. దీర్ఘకాలికంగా ఈ రసాయనాల వాసన పీల్చడం వల్ల మైగ్రేన్ తలనొప్పి, తల తిరగడం, అనారోగ్య సూచనలు కలగవచ్చు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు , శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారు నెయిల్ పాలిష్ వాసన తక్కువ ఉండే ప్రోడక్టులను ఎంచుకోవడం మంచిది. కొంతమంది నెయిల్ పాలిష్‌ను ఎక్కువగా వాడడం వల్ల గోర్లు పసుపు రంగులోకి మారిపోతాయి. ఇది ప్రధానంగా డార్క్ కలర్స్ ఎక్కువగా ఉపయోగించినప్పుడు జరుగుతుంది. హార్మోన్ అసమతుల్యత : కొన్ని అధ్యయనాలు నెయిల్ పాలిష్‌లోని ఫథాలేట్స్ వంటి రసాయనాలు శరీరంలోని హార్మోన్లను ప్రభావితం చేయగలవని సూచిస్తున్నాయి. దీని వల్ల గర్భధారణ సమస్యలు, హార్మోన్ ఇంబ్యాలెన్స్, తక్కువ ఫెర్టిలిటీ వంటి సమస్యలు తలెత్తవచ్చు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు ఎక్కువగా నెయిల్ పాలిష్ వాడకూడదు. ఫార్మాల్డిహైడ్ వంటి కొన్ని రసాయనాలు దీర్ఘకాలికంగా నెయిల్ పాలిష్‌లో ఉండడం వల్ల క్యాన్సర్ కారకంగా మారే అవకాశం ఉంది. అయితే, చాలా కంపెనీలు ఇప్పుడు ఫార్మాల్డిహైడ్-ఫ్రీ నెయిల్ పాలిష్‌లు అందుబాటులోకి తెస్తున్నాయి. నెయిల్ పాలిష్ రిమూవర్ హాని : నెయిల్ పాలిష్ తొలగించడానికి ఉపయోగించే ఏసిటోన్ బేస్డ్ రిమూవర్లు గోర్ల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. ఏసిటోన్ గోర్లలోని సహజ తేమను తొలగించి అవి పొడిగా మారేలా చేస్తుంది. దీని వల్ల గోర్లు విరిగిపోవడం మరింత ఎక్కువగా మారడం జరుగుతుంది. సాధ్యమైనంత వరకు నాన్-ఏసిటోన్ రిమూవర్‌ను ఉపయోగించడం ఉత్తమం. నెయిల్ పాలిష్‌ని తరచుగా ఉపయోగించడం వల్ల గోళ్ల చుట్టూ ఉండే చర్మం దెబ్బతిని, ఇన్ఫెక్షన్లకు గురయ్యే ప్రమాదం ఉంది నెయిల్ పాలిష్ అందాన్ని పెంచే సాధనమే అయినప్పటికీ, దీని వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను కూడా అర్థం చేసుకోవాలి. సహజమైన, కెమికల్-ఫ్రీ నెయిల్ పాలిష్‌లను ఎంచుకోవడం, గోర్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరం. అప్పుడే మనం అందాన్ని పరిరక్షించుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోగలం. గోళ్లను ఆరోగ్యంగా ఉంచడానికి విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉండే ఆహారం తీసు కోండి.

# అల్సర్లతో అల్లాడుతున్నారా? ఫస్ట్ ఏం తినాలో తినకూడదో తెలుసుకోండి.!



అల్సర్లు అన్నవాహిక, కడుపు లేదా చిన్న ప్రేగు యొక్క లోపలి పొరలో ఏర్పడే పుండ్లు. ఇవి సాధారణంగా హెలికోబాక్టర్ పైలోరి (ఊ. పైలోరి) అనే బ్యాక్టీరియా వల్ల లేదా నాన్-స్టెరాయిడల్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ వంటి కొన్ని మందుల వాడకం వల్ల వస్తాయి. అల్సర్ల చికిత్సలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని ఆహారాలు అల్సర్లను నయం చేయడానికి, నొప్పిని తగ్గించడానికి , పరిస్థితిని మరింత దిగజార్చకుండా నిరోధించడానికి సహాయపడతాయి. తేలికగా జీర్ణమయ్యే ఆహారం: సులభంగా జీర్ణమయ్యే ఆహారాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. ఉడికించిన కూరగాయలు, మెత్తని అన్నం, అరటిపండ్లు , యాపిల్ సాస్ వంటి ఆహారాలు కడుపుపై ఒత్తిడిని తగ్గించి, జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. వేయించిన , జిడ్డుగల ఆహారాలకు దూరంగా ఉండాలి, ఎందుకంటే అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి . అల్సర్లను మరింత తీవ్రతరం చేస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు వంటి ఆహారాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, తద్వారా అల్సర్ల నుండి ఉపశమనం లభిస్తుంది. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారం: విటమిన్ ఎ కణాల పునరుత్పత్తికి మరియు శోథ నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. క్యారెట్లు, బచ్చలికూర , చిలగడదుంపలు వంటి ఆహారాలలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ అల్సర్లను నయం చేయడానికి మరియు కడుపు యొక్క లైనింగ్‌ను రక్షించడానికి సహాయపడుతుంది. ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కలిగి ఉంటాయి, ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి సహాయపడతాయి. పెరుగు , పులియబెట్టిన ఆహారాలలో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. నీరు - ఇతర ద్రవాలు: తగినంత నీరు త్రాగటం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. మూలికా టీలు, కొబ్బరి నీరు వంటి ఇతర ద్రవాలు కూడా అల్సర్లకు ఉపశమనం కలిగిస్తాయి. కార్బోనేటేడ్ పానీయాలు కడుపులో గ్యాస్‌ను పెంచుతాయి. అల్సర్లను మరింత అసౌకర్యంగా చేస్తాయి. సోడా, ఇతర కార్బోనేటేడ్ డ్రింక్స్‌ను నివారించాలి. కారంగా ఉండే ఆహారాలు అల్సర్లను మరింత తీవ్రతరం చేస్తాయి . నొప్పిని పెంచుతాయి. మిరపకాయలు, కారం, ఇతర స్పైసీ మసాలా దినుసులకు దూరంగా ఉండాలి. 00:00 / 01:30 తీసుకోకూడని ఆహారాలు: సిట్రస్ పండ్లు, టమోటాలు వంటి పుల్లని ఆహారాలు కడుపులో ఆమ్లతను పెంచుతాయి . అల్సర్లను మరింత బాధాకరంగా చేస్తాయి. కెఫిన్ , ఆల్కహాల్ కడుపులో ఆమ్ల ఉత్పత్తిని పెంచుతాయి. అల్సర్లను నయం చేయకుండా నిరోధిస్తాయి. కాఫీ, టీ , ఆల్కహాల్‌ను నివారించాలి. ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉప్పు, చక్కెర, కొవ్వు అధికంగా ఉంటాయి, ఇవి అల్సర్లను మరింత తీవ్రతరం చేస్తాయి. ఫాస్ట్ ఫుడ్, ప్యాక్ చేసిన స్నాక్స్‌కు దూరంగా ఉండాలి.

# నిద్రలేని రాత్రులు వేధిస్తున్నాయా? ఒక్క గ్లాసు ఇది తాగితే చాలు..

పసుపు పాలు, దీనిని "గోల్డెన్ మిల్క్" అని కూడా పిలుస్తారు, ఇది ఒక సాంప్రదాయ భారతీయ పానీయం, ఇది శతాబ్దాలుగా దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపును పాలలో మరిగించి తయారు చేస్తారు, తరచుగా అల్లం, దాల్చినచెక్క , నల్ల మిరియాలు వంటి ఇతర సుగంధ ద్రవ్యాలు కలుపుతారు. ఈ పానీయం రాత్రిపూట నిద్రకు ముందు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మెరుగైన నిద్ర: పసుపులో కర్కుమిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది, ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది తరచుగా నిద్రలేమికి కారణమవుతుంది. పసుపు పాలు మెదడును ప్రశాంతపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపులో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్,యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు, ఫ్లూ , ఇతర ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు పిత్త ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది కొవ్వులను జీర్ణం చేయడానికి అవసరం. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో , మలబద్ధకం, ఉబ్బరం మరియు గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపులోని కర్కుమిన్ సహజ నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. ఇది కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు మరియు తలనొప్పి వంటి దీర్ఘకాలిక నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపు పాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది: పసుపు పాలు మెదడులో డోపమైన్ , సెరోటోనిన్ స్థాయిలను పెంచుతాయి, ఇవి మానసిక స్థితిని మెరుగుపరచడానికి , ఆందోళనను తగ్గించడానికి సహాయపడతాయి. ఇది జ్ఞాపకశక్తిని , అభిజ్ఞా పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. పసుపులోని యాంటీఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి మరియు చర్మంపై ముడతలు మరియు మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు పాలు చర్మాన్ని ప్రకాశవంతంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: పసుపు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో , రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పసుపు పాలు రక్త నాళాల పనితీరును మెరుగుపరచడంలో , గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు పసుపులోని కర్కుమిన్ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించగలదని సూచిస్తున్నాయి. అయితే, ఈ అంశంపై మరింత పరిశోధన అవసరం.' పసుపు పాలు తయారు చేయడం సులభం , రుచికరమైనది. మీరు దీన్ని వివిధ రకాల పాలు , సుగంధ ద్రవ్యాలతో తయారు చేసుకోవచ్చు. ఉత్తమ ఫలితాల కోసం, సేంద్రీయ పసుపు , తాజా పదార్థాలను ఉపయోగించడం మంచిది. పసుపు పాలు సాధారణంగా సురక్షితమైనవి, అయితే మీరు ఏదైనా మందులు తీసుకుంటుంటే లేదా ఆరోగ్య సమస్యలు ఉంటే, దానిని క్రమం తప్పకుండా తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.



# పెరుగుతో బరువుకు చెక్... ఇంకా బోలెడు అద్భుత ప్రయోజనాలు!



చాలామంది విపరీతమైన బరువుతో బాధపడుతూ బరువు తగ్గడం కోసం నానా తంటాలు పడుతూ ఉంటారు. అంటే బరువు తగ్గి నాజూకుగా మారాలి అనుకుంటే కొన్ని ఆహార పదార్థాలను తప్పకుండా తీసుకోవాలి. మీకు అటువంటి ఆహారాలలో పెరుగు ఒకటి. పెరుగుతో బరువు తగ్గటం మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. మరి పెరుగుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గురించి ప్రస్తుతం తెలుసుకుందాం పెరుగు తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు సీజన్ ఏదైనా సరే ప్రతీ ఒక్కరూ పెరుగు తీసుకుంటే మనకి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి .రోజువారి ఆహారంలో భాగంగా పెరుగును తీసుకోవడం ఎంతో మంచిది.. పెరుగులో మెగ్నీషియం, క్యాల్షియం , విటమిన్లు ఉంటాయి. పెరుగు మన శరీరంలో మంచి బ్యాక్టీరియాని వృద్ధి చేస్తుంది. గట్ హెల్త్ ను పెంచుతుంది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి మలబద్ధకాన్ని నివారిస్తుంది. పెరుగుతో ఈ అనారోగ్యాల నుండి రక్షణ ప్రతిరోజు మనం పెరుగు తీసుకోవడం వల్ల ఇందులో ఉండే ప్రోబయోటిక్ అనేక అనారోగ్య సమస్యలను అదుపులో ఉంచుతాయి. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులతో బాధపడేవారు పెరుగు తినడం వల్ల కొంతమేర ఒక ఉపశమనం పొందుతారు. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించి, రక్త సరఫరాను సమన్వయం చేస్తాయి. పెరుగు తినటం వలన గుండె జబ్బుల ప్రమాదం నుండి రక్షణ పొందుతారు. పెరుగులో నల్లమిరియాల పొడి కలిపి తీసుకుంటే బెనిఫిట్ పెరుగులో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది . ఇక పెరుగులో నల్ల మిరియాల పొడిని కలుపుకుని తింటే ఎముకలకు బలం చేకూరుతుంది. జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. అలెర్జీలు, అధిక రక్తపోటు, ఉబ్బసం వంటి సమస్యలు ఉన్నవారు నల్ల మిరియాల జోలికి పోకుండా ఉంటేనే మంచిది. ఖనీలివతీవట ఃఎ బరువు తగ్గేందుకు పెరుగు బెస్ట్ పెరుగులో ప్రో బయోటిక్స్ , యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీనిని నల్ల మిరియాల పొడితో కలిపి తింటే బరువు తగ్గటానికి వీలు అవుతుంది. శరీరాకృతి కోసం వ్యాయామాలు చేసే వారు కూడా పెరుగును ఆహారంలో భాగం చేసుకుంటే సన్నగా నాజూగ్గా మారే అవకాశం ఉంది. పెరుగు ఆహారంలో భాగంగా చేసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఇక చర్మ ఆరోగ్యానికి, కేశాల ఆరోగ్యానికి కూడా పెరుగు దోహదం చేస్తుంది. టతిబఇశ్రీజీతిఎవతీ: ఈ కథనం వైద్య నిపుణుల సూచనలు మరియు ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న అంశాల ఆధారంగా రూపొందించబడింది. నీనివతినిటతిజీ దీనిని ధృవీకరించలేదు.





# మూవీ రివ్యూ : సార్ మేడమ్



'సార్ మేడమ్' మూవీ రివ్యూ నటీనటులు: విజయ్ సేతుపతి- నిత్యా మీనన్- ఆర్కే శంకర్-చెంబన్ వినోద్ జోస్- దీపా శంకర్- యోగిబాబు- కాళి వెంకట్-శరవణన్ తదితరులు సంగీతం: సంతోష్ నారాయణన్ ఛాయాగ్రహణం: సుకుమార్ నిర్మాతలు: సెంథిల్ త్యాగరాజన్-అర్జున్ త్యాగరాజన్ రచన-దర్శకత్వం: పాండిరాజ్ కథ: ఆకాష్ అలియాస్ ఆకాశం (విజయ్ సేతుపతి) పదో తరగతిలో ఫెయిలవడంతో చదువు మానేసి.. సొంతంగా నాన్ వెజ్ హోటల్ పెట్టి దాన్ని కుటుంబంతో కలిసి విజయవంతంగా నడుపుతుంటాడు. అతను డిగ్రీ చదివిన రాణి (నిత్యా మీనన్)ని పెళ్లి చూపులు చూసేందుకు వెళ్తాడు. అక్కడ ఆకాశం బాగా చదువుకున్నట్లు అబద్ధం చెప్పి రాణి కుటుంబాన్ని పెళ్లికి ఒప్పిస్తుంది ఆకాశం తల్లి. ఐతే రాణికి మాత్రం తన గురించి నిజం చెప్పి ఆమె మనసు గెలుచుకుంటాడు ఆకాశం. ఇద్దరూ ఒకరినొకరు ఎంతో ఇష్టపడి పెళ్లి చేసుకున్న ఆకాశం-రాణి.. తర్వాత మాత్రం గొడవ పడతారు. అపార్థాలు పెరిగిపోయి విడాకులు తీసుకునే వరకు వెళ్లిపోతారు. ఇంతకీ వీరి మధ్య గొడవలకు కారణమేంటి.. అవి పరిష్కారం అయి ఇద్దరూ తిరిగి కలిశారా లేదా అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: పేరుకు తమిళ నటుడే అయినా బహు భాషల్లో మంచి ఆదరణ తెచ్చుకున్నాడు విజయ్ సేతుపతి. నిత్య మీనన్ సైతం తన లాగే మంచి పెర్ఫామర్ గా గుర్తింపు సంపాదించింది. కంటెంట్ తో సంబంధం లేకుండా వీరి నటన కోసం థియేటర్లకు వెళ్లే ప్రేక్షకులు ఉన్నారు. అలా విడి విడిగా అంత మంచి గుర్తింపు తెచ్చుకున్న ఇద్దరు మేటి నటులు కలిసి సినిమా చేస్తే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి ఉంటుందనడంలో సందేహం లేదు. అనువాద చిత్రమైనప్పటికీ తెలుగు ప్రేక్షకులు కూడా 'సార్ మేడమ్' సినిమాను చూడాలనుకోవడానికి ఇంతకుమించి కారణం అక్కర్లేదు. ఐతే వైవిధ్యమైన పాత్రలు.. నటనకు పెట్టింది పేరైన ఈ ఇద్దరితో తమిళ దర్శకుడు పాండిరాజ్ ఒక సగటు ఫ్యామిలీ డ్రామా తీశాడు 'సార్ మేడమ్'లో. ఫ్యామిలీ డ్రామాలో అయినా కొత్తగా ఏమైనా చూపించాడా అంటే అదేమీ లేదు. సీరియళ్లలో చూసే భార్యాభర్తల అపార్థాలు.. అత్తా కోడళ్ల గొడవలు.. పంచాయితీల చుట్టూనే మొత్తం సినిమాను లాగించేశాడు. సేతుపతి-నిత్యా మీనన్ ఎప్పట్లాగే తమ పాత్రల్లో ఒదిగిపోయినా.. అక్కడక్కడా కొన్ని కామెడీ సీన్లు వర్కవుట్ అయినా.. తమిళ అతి డామినేట్ చేసేలా సాగే రొటీన్ ఫ్యామిలీ డ్రామా నిరాశకే గురి చేస్తుంది. ఎంతో ఇష్టపడి పెళ్లి చేసుకున్న జంట మధ్య అపార్థాలు రావడం.. వాళ్లిద్దరూ విడిపోయే పరిస్థితి వచ్చి మళ్లీ కలవడం.. సింపుల్ గా 'సార్ మేడమ్' కథ ఇది. ఇలాంటి కథలు బోలెడన్ని చూశాం. జంట మధ్య విభేదాలను చూపించడానికి రకరకాల మార్గాలున్నాయి. ఐతే దర్శకుడు పాండిరాజ్ మాత్రం ఎక్కువ క్రియేటివిటీ వాడకుండా.. సగటు మధ్య తరగతి ఇళ్ళలో ఏం జరుగుతుందో అది చూపించాలని అనుకున్నాడు. భార్యాభర్తల మధ్య గొడవలు రావడంలో ఎక్కువగా భర్త తల్లి.. ఆడబిడ్డ.. భార్య తల్లి లాంటి వాళ్లు కారణమవుతుంటారు. వీరిలో ఒకరితో ఒకరికి పొసగకపోవడం.. ఒకరి మీద ఒకరు చాడీలు చెప్పడం.. వెనుక ఉండి ఒకరు రెచ్చగొట్టడం.. లాంటి కారణాలు గొడవలకు దారి తీస్తాయి. ప్రతి ఇంట్లో ఉండే ఇలాంటి వ్యవహారాలను సినిమాల్లో కూడా చూపిస్తుంటారు కానీ.. అది ఒకటో రెండో సీన్ల వరకు అయితే ఓకే. కానీ సినిమా అంతా ఇవే వ్యవహారాలతో నడిపిస్తే? గొడవలు.. అలకలు.. అపార్థాలు.. ఇగోలు.. బుజ్జగింపులు.. పంచాయితీలు.. ఇలా సినిమా మొత్తం వీటి చుట్టూనే తిరిగితే? సేతుపతి-నిత్యా మీనన్ లాంటి జంటను పెట్టుకుని ఇదేం నస అనిపించకుండా ఉంటుందా? 'సార్ మేడమ్' సినిమా సరిగ్గా అదే ఫీలింగ్ కలిగిస్తుంది. ంటలవతీబితిబవఎవనిబి సేతుపతి-నిత్యల మధ్య కెమిస్ట్రీ.. వారి మధ్య కొన్ని సరదా సన్నివేశాలు.. అక్కడక్కడా కొన్ని కామెడీ సీన్లు 'సార్ మేడమ్'లో కొంత మేర ఎంగేజ్ చేస్తాయి. కానీ వీటి నిడివి తక్కువ. విసుగు తెప్పించే ఫ్యామిలీ డ్రామాతోనే మిగతా సినిమా అంతా నిండిపోయింది. ప్రేక్షకులకు కొంచెం రిలీఫ్ ఇవ్వడానికైనా దర్శకుడు వేరే ఎపిసోడ్లు ఏమైనా పెట్టాల్సింది. కానీ హీరో హీరోయిన్ల మధ్య పరిచయం.. హోటల్లో పరోటాల చుట్టూ తిరిగే కొన్ని సీన్ల వరకు ఆసక్తికరంగా అనిపించే 'సార్ మేడమ్' తర్వాత.. సీరియల్ తరహాలో సాగే సిల్లీ గొడవల చుట్టూ తిరుగుతూ ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడుతుంది. పూర్తిగా తమిళ నేటివిటీతో మరీ లౌడ్ గా సాగే సీన్లు ఒక దశ దాటాక విసుగు పుట్టిస్తాయి. కామెడీ సైతం మరీ లౌడ్ గా ఉండి ఎంజాయ్ చేయలేని విధంగా తయారైంది. సినిమా ముగింపు సన్నివేశాలు ప్రేక్షకుల అంచనాకు తగ్గట్లే ఉంటాయి. అక్కడ కొంచెం ఎమోషన్ వర్కవుట్ అయింది. మొత్తంగా చూస్తే సేతుపతి-నిత్య నటన కోసం.. వాళ్లిద్దరి కెమిస్ట్రీ కోసం 'సార్ మేడమ్' చూడాలనుకుంటే ఓకే కానీ.. చాలా రొటీన్ గా సాగే ఈ ఫ్యామిలీ డ్రామా అందరికీ రుచించడం కష్టమే. నటీనటులు: విజయ్ సేతుపతి నటనకు వంక పెట్టడానికి ఏముంటుంది? పాత్ర ఏదైనా సులువుగా ఒదిగిపోయే అతను.. ఆకాశం పాత్రలోనూ అలాగే మెప్పించాడు. ఎక్కడా సేతుపతి కనిపించనివ్వకుండా.. ఆకాశం అనే క్యారెక్టర్ మాత్రమే హైలైట్ అయ్యేలా పెర్ఫామ్ చేశాడు. సినిమాను డ్రైవ్ చేసేది తన పాత్రే. సగటు పల్లెటూరి మధ్య తరగతి వ్యక్తిగా తన ఆహార్యం.. నటన రెండూ బాగున్నాయి. నిత్యా మీనన్ కూడా రాణి పాత్రలో సహజంగా నటించి మెప్పించింది. ఒకప్పటితో పోలిస్తే తన లుక్ కొంచెం ఆడ్ గా అనిపించినా.. ఈ పాత్రకు అయితే సరిపోయింది. పతాక సన్నివేశాల్లో తన నటన బాగుంది. యోగిబాబుకు చాలా స్క్రీన్ టైం ఉన్నా.. కామెడీ పండలేదు. మలయాళ నటుడు చెంబన్ హీరోయిన్ తండ్రి పాత్రలో రాణించాడు. హీరోయిన్ అన్నగా ఆర్కే సురేష్ బాగా చేశాడు. హీరో తల్లి పాత్రలో దీపా శంకర్ చాలా సహజంగా నటించింది. కాళి వెంకట్.. శరవణన్.. మిగతా నటీనటులు ఓకే. సాంకేతిక వర్గం: సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ తన మార్కు పక్కన పెట్టి.. ఈ కథకు తగ్గట్లు పాటలు-నేపథ్య సంగీతం అందించాడు. పాటలు వినసొంపుగా లేవు కానీ.. కథకు తగ్గట్లు సాగాయి. నేపథ్య సంగీతం బాగుంది. సుకుమార్ ఛాయాగ్రహణం ఓకే. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. ఒకప్పుడు 'పసంగ' సహా వైవిధ్యమైన కథలతో ఆకట్టుకున్న రైటర్ కమ్ డైరెక్టర్ పాండిరాజ్.. 'సార్ మేడమ్' కోసం మరీ రొటీన్ కథను ఎంచుకున్నాడు. సేతుపతి-నిత్య లాంటి జంటను పెట్టుకుని అతను ఇలాంటి కథను తీయాలనుకోవడం ఆశ్చర్యం. రచన- దర్శకత్వ పరంగా అంత మెరుపులేమీ కనిపించవు.

# పెద్ది కాదు విశ్వంభర ఉందని మర్చిపోయారా..?



మెగా హీరోల సినిమాలకు మెగా ఫ్యాన్స్ చేసే హంగామా ఒక రేంజ్ లో ఉంటుంది. మెగా సినిమా ఏదైనా వస్తుంది అంటే చాలు వాళ్లు చేసే హంగామా హైప్ ఎక్కిస్తుంది. ప్రజెంట్ మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర, ఓ పక్క గ్లోబల్ స్టార్ రాం చరణ్ పెద్ది రెండు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. విశ్వంభర సినిమా పూర్తిగా గ్రాఫిక్స్ వర్క్ జరుపుకుంటుంది. ఐతే విశ్వంభర డైరెక్టర్ వశిష్ట వరుస ఇంటర్వ్యూస్ లో సినిమా గురించి ఇంటర్వ్యూస్ ఇస్తున్నాడు. కానీ అవేవి ఆశించిన రేంజ్ లో బజ్ క్రియేట్ చేయట్లేదు. పెద్ది మీద మెగా ఫ్యాన్స్ ఫోకస్.. మెగా ఫ్యాన్స్ అంతా కూడా తమ ఫోకస్ అంతా కూడా పెద్ది మీద ఉంచారు. మధ్యలో విశ్వంభర సినిమా ఒకటి ఉందని మర్చిపోయినట్టు ఉన్నారు. విశ్వంభర సినిమాను వశిష్ట చాలా గ్రాండియర్ గా తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తుంది. ఐతే సినిమా గురించి ఈ సైలెన్స్ అంతా మంచిదే అంటున్నారు. ఎందుకంటే సినిమాపై ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి సర్ ప్రైజ్ చేస్తే సూపర్ హిట్ అవుతుంది. అలా కాకుండా సినిమాపై భారీ హైప్ వచ్చి ఆ అంచనాలను అందుకోకపోతే దెబ్బ పడుతుంది. హీరోగా గట్టి స్కెచ్‌తోనే మెగా ఫ్యాన్స్ ఐతే మాట్లాడితే పెద్ది, ఓజీ అంటారే తప్ప చిరంజీవి విశ్వంభర గురించి సోషల్ మీడియాలో ఎక్కడ ప్రస్తావించట్లేదు. ఇంత లో ప్రొఫైల్ లో చిరు సినిమా ఉండటం చాలా పెద్ద షాకింగ్ న్యూస్ అని చెప్పొచ్చు. యువి క్రియేషన్స్ బ్యానర్ లో తెరకెక్కుతున్న విశ్వంభర సినిమా విజువల్ ట్రీట్ ఇస్తుందని తెలుస్తుంది. ఐతే ఈ సినిమాపై ఫ్యాన్స్ గురి కుదరాలంటే మరో ప్రమోషనల్ వీడియో వదలాలి. త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా.. విశ్వంభర షూటింగ్ మొదలైనప్పుడు ఒక గ్లింప్స్ వదిలారు. ఆ నెక్స్ట్ ఒక సాంగ్ వచ్చింది. ఫస్ట్ గ్లింప్స్ ఓకే కానీ సాంగ్ రీచ్ అవ్వలేదు. ఐతే త్వరలో సినిమా నుంచి మరో టీజర్ రాబోతుందట. అది వచ్చిన తర్వాత విశ్వంభర మీద అంచనాలు పెరుగుతాయని అంటున్నారు. విశ్వంభర సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా సినిమాలో మీనాక్షి చౌదరి, ఆషిక రంగనాథ్ కూడా ఉన్నారు. విశ్వంభర రిలీజ్ ఎప్పుడన్నది కూడా క్లారిటీ లేదు. సెప్టెంబర్ రిలీజ్ అంటున్నారు కానీ అది ఇంకా కన్ ఫర్మ్ చేయలేదు. సో మెగా ఫ్యాన్స్ నిరాశకు అది కూడా ఒక రీజన్ అయ్యి ఉండొచ్చు.

# ఆ ఒక్క మాటతో 'కూలీ' హైప్ డబుల్




సూపర్ స్టార్ రజనీకాంత్ ఫ్యాన్స్‌తో పాటు అన్ని భాషల ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మూవీ 'కూలీ'. రజనీకాంత్ కు పాన్ ఇండియా రేంజ్‌లో అభిమానులు ఉంటారు, అంతే కాకుండా ఆయన సినిమాలు గతంలో ఇతర భాషల్లోనూ భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. తమిళ్‌లో రూపొందిన రజనీకాంత్ సినిమాలు దేశం మొత్తం కుదిపేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఆ మధ్య జైలర్ సినిమాతో మరోసారి రజనీకాంత్ తన సత్తా చాటిన విషయం తెల్సిందే. జైలర్ తర్వాత మళ్లీ ఆ స్థాయి సినిమా కోసం అభిమానులు వెయిట్ చేస్తున్నారు. త్వరలో రాబోతున్న కూలీ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలు పెంచే విధంగా మెల్ల మెల్లగా ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తున్నారు. ఆగస్టు 14న భారీ ఎత్తున విడుదల కాబోతున్న కూలీ సినిమా ప్రమోషన్స్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కూలీ సినిమాలోని పవర్ హౌస్ పాట గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఇటీవల రజనీకాంత్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ పాట గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జైలర్ సినిమాకు అనిరుధ్ అందించిన సంగీతం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా జైలర్ కోసం అనిరుధ్ అందించిన హుకుం సాంగ్ నెవ్వర్ బిఫోర్ అన్నట్లుగా నిలిచిన విషయం తెల్సిందే. రజనీకాంత్ అభిమానులు మాత్రమే కాకుండా అందరు హీరోల అభిమానులు ఆ థీమ్‌ను ఆస్వాదించారు. హీరోయిజంను మ్యూజిక్‌తోనూ ఎలివేట్ చేయవచ్చు అని దీన్ని బట్టి నిరూపితం అయ్యింది అంటూ అభిమానులు, ఇండస్ట్రీ వర్గాల వారు ఆ సమయంలో మాట్లాడుకున్న విషయం తెల్సిందే. హీరోగా గట్టి స్కెచ్‌తోనే అనిరుధ్‌కి ముద్దు పెట్టిన రజనీకాంత్ జైలర్ సినిమాలోని హుకుం పాట గురించి రజనీకాంత్ స్పందిస్తూ.. అనిరుధ్ భవిష్యత్తులో ఎప్పుడూ ఈ పాటను మించిన పాటను ఇవ్వలేడు అన్నాడు. అంతే కాకుండా స్టేజ్ పై అనిరుధ్‌కి ముద్దు పెట్టిన ఘటన అభిమానులు అంత సులభంగా మర్చి పోరు. రజనీకాంత్ నుంచి మళ్లీ ముద్దు పెట్టించుకోవాలి అనుకున్నాడో ఏమో కానీ అనిరుధ్ మరోసారి అంతకు మించిన పాటను కూలీ సినిమా కోసం అందించాడు. పవర్ హౌస్ పాట ఫ్యాన్స్‌కి పూనకాలు తెప్పించే విధంగా ఉంటుంది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. కేవలం రజనీకాంత్ ఫ్యాన్స్ మాత్రమే కాకుండా ప్రతి ఒక్క హీరో అభిమానులు సర్‌ప్రైజ్ అయ్యే విధంగా ఆ పాట ఉంటుందని, హుకం పాటకు రెట్టింపు హైప్ ఇచ్చే విధంగా ఉంటుందని స్వయంగా రజనీకాంత్ ఇంటర్వ్యూలో చెప్పడం చర్చనీయాంశంగా మారింది. ంశ్రీబనీ ఖీవజీట - సామ్ 'ఫ్యామిలీ మ్యాన్' మూడో పార్ట్.. ఈసారి మరింతగా... హుకుంను మించిన పాటను అనిరుధ్ ఇవ్వలేడని అనుకున్నాం. కానీ అతడు పవర్ హౌస్ పాటతో నా అభిప్రాయం తప్పు అని నిరూపించాడు. అతడి మ్యూజిక్ పవర్ ఏంటి అనేది మరోసారి పవర్ హౌస్ పాటతో లోకానికి చెప్పబోతున్నాడని రజనీకాంత్ చెప్పాడు. రజనీకాంత్ చెప్పిన ఈ ఒక్క మాటతో కూలీ సినిమా హైప్ డబుల్ అయింది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో సినిమా కావడంతో రాబోతున్న కారణంగా రజనీకాంత్ ఫ్యాన్స్‌కి ఫుల్ మీల్స్ ఖాయం అనే నమ్మకం ఉంది. ఇలాంటి సమయంలో రజనీకాంత్ వ్యాక్యలు మరో లెవల్‌కి సినిమాను తీసుకు వెళ్లాయి అనడంలో సందేహం లేదు.

# బ్రదర్ ఆఫ్ మృణాల్.. హీరోగా గట్టి స్కెచ్‌తోనే



బాలీవుడ్ లో నటవారసులకు కొదవేమీ లేదు. ఖాన్‌లు, కపూర్‌లు, బచ్చన్ ల కుటుంబాల నుంచి నటవారసులు పెద్ద తెరను ఏలేందుకు దూసుకొస్తున్నారు. అగ్ర సినీకుటుంబాల నుంచి నటీమణుల వెల్లువ కూడా అంతకంతకు పెరుగుతోంది. ఇలాంటి సమయంలో అందాల కథానాయిక మృణాల్ ఠాకూర్ తన సోదరుడు ధవల్ ఠాకూర్ ని వెండితెరకు పరిచయం చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. ధవల్ ఠాకూర్ 'తుక్రా కే మేరా ప్యార్' అనే ప్రేమకథా చిత్రంతో ఓటీటీలో ఆరంగేట్రం చేసాడు. ఇది గత ఏడాది నవంబర్ లో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ ప్రారంభమైంది. ఇప్పుడు పెద్దతెరపై కథానాయకుడిగా రాణించేందుకు అతడు భారీ ప్రణాళికల్ని కలిగి ఉన్నాడు. ంశ్రీబనీ ఖీవజీట - ఆడియన్స్‌కు బాలీవుడ్ స్టార్ క్షమాపణలు పక్కింటి అబ్బాయిలా... ధవల్ చూడటానికి పక్కింటి అబ్బాయిలా కనిపిస్తున్నాడు. షాహిద్ కపూర్ సోదరుడు ఇషాన్ ఖట్టర్ లా, ట్వల్త్ ఫెయిల్ విక్రాంత్ మాస్సేలా నేచురల్ లుక్స్ తో ఆకర్షిస్తున్నాడు. తన సోదరి మృణాల్ సలహాలు సూచనలు అనుసరిస్తూ బుద్ధిమంతుడిలా అతడు పరిశ్రమను అల్లుకుపోవడానికి సిద్ధంగా ఉన్నాడు. తొలి ప్రయత్నం 'తుక్రా కే మేరా ప్యార్' అతడి టీనేజీ దూకుడుకు తగ్గ కథాంశంతో రూపొందింది. ఈ చిత్రంలో ప్రేమకథతో పాటు, కుల వర్గ పోరాటాల నేపథ్యం.. కొత్త తరహా ప్రతీకార గాథ ఆకట్టుకున్నాయి. అతడు తొలి ప్రయత్నమే అందరి దృష్టిని ఆకర్షించినా, పెద్ద తెరపై ఇంకా చాలా నిరూపించుకోవాల్సి ఉంది. పరిశ్రమ లో టాప్ హీరోయిన్ గా ఎదిగేసిన మృణాల్ మార్గదర్శనంలో ధవల్ ఠాకూర్ మరింత షైన్ అయ్యేందుకు ఛాన్సుంది. ప్రస్తుతం అతడు బాక్సింగ్ ప్రాక్టీస్‌లో బిజీ బిజీగా ఉన్నాడు. జిమ్ లో కసరత్తులు చేస్తూ పర్ఫెక్ట్ ఫిట్ బాడీని ప్రిపేర్ చేస్తున్న వీడియోలు కూడా వైరల్ అవుతు న్నాయి.తాజాగా 'సన్ ఆఫ్ సర్ధార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌లోతనసోదరుడు ధవల్ ఠాకూర్ తో పాటు మృణాల్ కనిపించింది. అజయ్‌దేవగన్- మృణాల్ ప్రధాన పాత్రల్లో నటించిన సన్ ఆఫ్ సర్ధార్ 2 చక్కని కామిక్ టైమింగ్‌తో రూపొందించిన ఎమోషనల్ డ్రామా..ఈగురువారం సాయం త్రం ప్రివ్యూ షోలో అందరి లో యువహీరో ధవల్ ఛామింగ్ లుక్స్, ఫ్యాషన్‌సెన్స్,అందమైన చిరు నవ్వు చూపరులను ఆకర్షించాయి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**